



8



సముద్రానికి ఆనకట్టగా నిలిచిన మడ అడవి

మడ రక్షణ కవచం

- సునామీ, తుఫాన్లను ఎదుర్కొనే శక్తి
- 2018లో అంతర్జాతీయంగా గుర్తింపు
- జీవ వైవిధ్యానికి నిలయం మడ అడవులు
- రేపల్లె తీరంలో అభయారణ్యంగా అభివృద్ధి

సముద్రంలో 20 మీటర్ల ఎత్తు ఎదిగిన మడ అడవి



ఎక్సైజ్.. ఖుషీ

ఆదాయమే

ఆదాయం.. కాసుల గలగలలతో ఎక్సైజ్ కళకళలాడుతోంది. దరఖాస్తుల నుంచి లైసెన్సు ఫీజుల వరకు రూ.కోట్లు ఆదాయాన్ని ఎక్సైజ్ కళ్ల చూసింది. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో తొలి ఏడాది మద్యం ఆదాయం సుమారు రూ.424కోట్లు వచ్చినట్లు సమాచారం. వైసీపీ పాలనలో నిస్తేజంగా మారిన ఎక్సైజ్ విభాగం కూటమి ఏలుబడిలో గత వైభవం దిశగా అడుగులేస్తోంది. దరఖాస్తుల ప్రక్రియ మొదలు లాటరీ, లైసెన్సులు జారీ, స్టాక్‌కు ఇండెంట్, దుకాణాల ప్రారంభం తదితర అంకాలన్నీ విజయవంతంగా ముగియడంతో పాటు ప్రభుత్వ ఖజానాకు రాబడి ఆశించిన స్థాయిలోనే దక్కడంతో ఎక్సైజ్ శాఖ ఆనందంలో ఉంది.

- మస్తుగా మత్తు రాబడి
- దరఖాస్తుల ఆదాయం రూ.184 కోట్లు
- లైసెన్సు ఫీజు సుమారు రూ.240 కోట్ల ఆర్జన
- వైసీపీ పాలనలో నిస్తేజంగా ఎక్సైజ్ విభాగం

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

వైసీపీ పాలనలో ప్రభుత్వమే మద్యం వ్యాపారం నిర్వహించింది. మద్యాన్ని నియంత్రిస్తూ అక్రమ మద్యాన్ని అరికట్టాల్సిన ఎక్సైజ్ విభాగాన్ని వైసీపీ ప్రభుత్వం పనిలేకుండా చేసింది. కూటమి ప్రభుత్వం మద్యం నూతన పాలసీని ప్రవేశపెట్టి మద్యం వ్యాపారాన్ని ప్రైవేటుకు అప్పగించింది. మద్యం షాపులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే కార్యక్రమంలో భాగంగా ఈ నెల 1 నుంచి మొదలైన ప్రక్రియ ఇటీవల లైసెన్సుదారులు షాపులు ప్రారంభించడంతో ఓ కొలిక్కి వచ్చింది. దీంతో ఎక్సైజ్ విభాగానికి అటు దరఖాస్తుల రూపంలో కానీ ఇటు లైసెన్సు ఫీజు తొలి వాయిదా రూపేణా పెద్ద ఎత్తున ఆదాయం సమకూరింది. అన్నింటికన్నా మించి వైసీపీ ప్రభుత్వంలో విధులకు తమను దూరం చేసిందనే భావనలో ఉన్న ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు ప్రైవేటు ప్రక్రియ మొదలైన దగ్గర నుంచి క్షణం తీరిక లేకుండా పనిఒత్తిడిలో నిమగ్న మయ్యారు. బాపట్ల జిల్లాలో మొత్తం 7 సర్కిళ్ల పరిధిలో 117 షాపుల లైసెన్సుల కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. గడువు ముగిసే ఈ నెల 11 నాటికి మొత్తం 2,149 దరఖాస్తులు రాగా దీని రూపేణా రూ.43 కోట్లు ఆదాయం ప్రభుత్వ ఖజానాకు సమకూరింది. లాటరీలో షాపులు దక్కించుకున్న లైసెన్సుదారులు ఏడాదికి 6 వాయిదాల్లో లైసెన్సు ఫీజు చెల్లించే వెసులుబాటును ప్రభుత్వం కల్పించగా తొలి వాయిదాలో ఎక్సైజ్ శాఖకు సమకూరిన ఆదాయం రూ.12.7 కోట్లుగా ఉంది. ఇది తొలి వాయిదానే కానుండడంతో ఏడాది ముగిసే సరికి లైసెన్సు ఫీజు ద్వారానే దాదాపు .రూ.73 కోట్లు రాబడి రానుంది. ఇది రెండో ఏడాదిలో మరింత పెరగనుంది. గుంటూరు జిల్లాలో 127 షాపులకు 4,448 దరఖాస్తులు రాగా రూ.89 కోట్ల ఆదాయం ఖజానాకు జమైంది. పల్నాడు జిల్లాలో 129 షాపులకు 2,638 దరఖాస్తులు రాగా రూ.52 కోట్ల ఆదాయం సమకూరింది. తొలి ఏడాది లైసెన్సు ఫీజు రూపంలో గుంటూరు జిల్లాలో రూ.87కోట్లు, పల్నాడు జిల్లాలో 80 కోట్ల రానుంది. మూడు జిల్లాలకు కలిపి మొత్తం ఏడాదికి లైసెన్సు ఫీజు రూపంలో రూ.240 కోట్లు ప్రభుత్వానికి రాబడి రానుంది.

నిబంధనలపై కసరత్తు

మద్యం దుకాణాలను శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేసుకోవడానికి ఈ నెల చివరివరకు ఎక్సైజ్ శాఖ వెసులుబాటు ఇచ్చింది. ఇందులో భాగంగా లైసెన్సుదారులు అమ్మకాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో షాపు పెట్టడానికి వ్యాపారులు అన్వేషిస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వ రికార్డుల్లో నమోదై ఉన్న గుడులు, బడులతో పాటు ఆస్పత్రులకు వంద మీటర్ల దూరంలోనే షాపులు ఉండాలి. ప్రైవేటు మద్యం దుకాణాలు తెరుచుకోగా మొన్నటి వరకు ఉన్న ప్రభుత్వ దుకాణాలు మూతపడ్డాయి. వాటిలోని స్టాక్‌తో పాటు ఇతర ఆస్తులను ఇప్పటికే రెవెన్యూ విభాగం సమక్షంలో గణించి భద్రపరిచారు.

నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి...

దుకాణాల ఏర్పాటులో ఎక్సైజ్‌శాఖ జారీచేసిన మార్గదర్శకా లను పాటించేలా లైసెన్సుదారులు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు. ప్రభుత్వం ఈ నెలఖారువరకు ఇచ్చిన వెసులుబాటును ఉపయోగించుకుని నిబంధనల ప్రకారం ప్రదేశాన్ని ఎంపిక చేసుకుని వ్యాపారం సాగించాలన్నారు. ఎమ్మార్పీ ఉల్లంఘనలపై కూడా దృష్టి పెడతామని అధికారులు చెబుతున్నారు.

కొనసాగుతున్న ఒత్తిళ్లు..

లాటరీలో లైసెన్సు దక్కించుకున్న వారు ఇప్పటికే తాత్కాలిక ప్రాతిపదికన షాపులు ఏర్పాటు చేసుకున్నారు. పలు చోట్ల రద్దీ ప్రాంతాల్లో పోటీ పడడంతో కూతవేటు దూరంలోనే షాపులు ఏర్పాటు చేసుకున్నారు. బాపట్ల చీలురోడ్డు సెంటర్‌తో పాటు మార్కెట్ ఏరియాలో ఇదే పరిస్థితి నెలకొంది. షాపులు మార్చుకోవడానికి ఈ నెల చివరి వరకు ఎక్సైజ్ శాఖ గడువు ఇవ్వడంతో ఓ అవగాహనకు వచ్చి షాపులను దూరంగా పెట్టుకోవడానికి మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. మరో వైపు ఇప్పటికీ షాపుల దక్కించుకున్న వారితో తెరవెనక బేరసారాలు ముమ్మరంగానే జరుగుతున్నట్లు సమాచారం. పాలకపార్టీ నేతల అనుచరగణం లైసెన్సు దారులపై ఒత్తిడి తెచ్చి తాము భాగస్వాములయ్యే విధంగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. టీడీపీ అధినాయకత్వం ఇప్పటికే మద్యం, ఇసుక వ్యవహారల్లో నేతల జోక్యం సహించేది లేదని తేల్చి చెప్పడంతో చాలా మంది నేతలు వెనకడుగు వేసినప్పటికీ వారి అనుచరగణం మాత్రం పట్టు వీడకుండా రాయబారాలు నడుపుతూనే ఉన్నారు.



యంత్రాలు.. ఎప్పుడిస్తారో?

- రాయితీ పరికరాల కోసం నిరీక్షణ
- పంటలకు సూక్ష్మ పోషకాలూ లేవాయె
- కల్లాలపై కప్పే పట్టలకు ఎదురుచూపులు
- కూటమి ప్రభుత్వంపై అన్నదాతల ఆశలు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

స్ప్రేయర్లు, కల్టివేటర్లు, ట్రాక్టర్లు రైతులకు సాగులో సహాయకారిగా ఉంటాయి. పంటలకు నష్టం వాటిల్లకుండా మంచి దిగుబడులు వచ్చేందుకు సూక్ష్మపోషకాలు అవసరం. కల్లాల్లో పంట ఉత్పత్తుల రక్షణకు టార్పాలిన్ పట్టలు రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటాయి. గత టీడీపీ ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు రాయితీపై యంత్రపరికరాలను, సూక్ష్మపోషకా లను, ఉచితంగా టార్పాలిన్ పట్టలు పంపిణీ చేసింది. అయితే గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వీటిని విస్మరించడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టి నాలుగు నెలలు దాటుతున్నా రాయితీ పరికరాలు, సూక్ష్మపోషకాలు, టార్పాలిన్ పట్టలు పంపిణీ ఊసే మరిచింది. గత టీడీపీ పాలనలో యంత్ర పరికరాలు, సూక్ష్మ పోషకాలను క్రమం తప్పకుం డా రాయితీపై పంపిణీ చేసినట్లే ఇప్పుడు కూడా అందించాలని అన్నదాతలు కోరుతున్నారు. యంత్రపరికరాలు, సూక్ష్మ పోషకాల కోసం పల్నా డు, గుంటూరు, బాపట్ల జిల్లాల రైతులు ఎదురు చూస్తున్నారు. సాగుకు అవసరమయ్యే యంత్ర పరికాలు అందుబాటులో లేవు. కొన్నిచోట్ల అద్దె ప్రాతిపాదికను అందుబాటులో ఉన్నా అవి అంద రికీ అందడంలేదు. ఇక రాయితీపై పంటలకు అవసరమైన సూక్ష్మపోషకాల పంపిణీ కూడా నిలిచిపోయి ఉంది. గతంలో టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు రాయితీపై సూక్ష్మపోష కాలు అందజేసి రైతు లకు అండగా నిలిచేది. అయి తే వైసీపీ అధికా రంలోకి వచ్చిన తర్వాత రాయితీ అనే మాటను విస్మరించింది. యంత్ర పరికరాలు, సూక్ష్మపోషకాల పంపిణీ చేయడాన్ని విస్మరించిం ది. చివరకు టార్పాలిన్ పట్టలకు కూడా మంగళం పాడింది. దీంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడేవారు. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తిరిగి వ్యవసాయ రంగానికి పూర్వ వైభవం వస్తుందని.. సాగు కష్టా లు తీరతాయని.. రైతులు ఎదురుచూస్తున్నారు.

గత ఐదేళ్లు సాగుకు ఇబ్బంది

సాగుకు యంత్రపరికరాలు ఎంతో అవసరం. ఇవి లేనిదే వ్యవసాయ పనులు ముందుకు సాగే పరిస్థితి లేదు. గత ఐదేళ్ల రాయితీ యంత్రపరికాల పంపిణీ జరగలేదు. దీంతో రైతులు సాగుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పంటలకు ఆశించే తెగుళ్ల నివారణకు మందు పిచికారి చేయాలంటే స్ప్రేయర్లు తప్పనిసరి. గ్రామాల్లో స్ప్రేయర్ల కొరతను రైతులు ఎదుర్కొంటున్నారు. అరకొర స్ప్రేయర్లతో మందు పిచికారి చేస్తున్నారు. దీనివల్ల మందు పిచికారిలో జాప్యం జరిగి పంటలు దెబ్బతింటున్నాయి. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పెద్దఎత్తున తైవాన్ స్ప్రేయర్లు పంపిణీ జరిగింది. వాటిలో ఉన్న కొన్ని స్ప్రేయర్లతోనే రైతులు ఇప్పటి వరకు నెట్టుకు వస్తున్నారు. తైవాన్ యంత్రపరి కరాలు, స్ప్రేయర్లకు డిమాండ్ బాగుంది. రాయితీ స్ప్రేయర్ల కోసం వ్యవసాయ కార్యాలయాల చుట్టూ రైతులు ప్రదక్షిణలు చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి స్ప్రేయర్లు సరఫరా లేదని అధికారులు చెబుతున్నారు. ఈ సమాధానంతో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, కల్టివేటర్లు, పవర్‌వీడర్, ట్రాక్టర్లు ఇలా 19 రకాల యంత్రపరికరాలను రాయితీపై పంపిణీ చేయాల్సి ఉంది. అయితే నేటి వరకు ప్రభుత్వం వీటి ఊసెత్తకపోవడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక గత కొన్ని రోజులుగా అధిక వర్షాలు రైతుల గుండెల్లో వణుకు పుటిస్తున్నాయి. కల్లాల్లో ఆరబోసిన కుప్పలు తడవకుండా రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. పట్టలు(టార్పాలిన్లు) అద్దెకు తెచ్చుకుని పంటలను కాపాడుకుంటున్నారు. ఈ విషయంలో మిరప రైతుల కష్టాలు చెప్పనలవి కావు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉచితంగా పట్టలు పంపిణీ జరిగింది. వీటి పంపిణీని వైసీపీ ప్రభుత్వం విస్మరించింది. దీంతో మిరప కల్లాల్లో ఉన్న సమయంతో వర్షాలకు తడిచి రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతుల వద్ద పట్టలు లేక.. అద్దెకు దొరక్క మిరప, మొక్కజొన్న వంటి పంటలను కాపాడుకోలేక నష్టాలను చవిచూశారు. ప్రస్తుతం మిరప, ఇతర పంటలు చేతికి వచ్చే సమయానికి కూటమి ప్రభుత్వం పట్టలు పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.



తైవాన్ స్ప్రేయర్

సూక్ష్మ పోషకాల కోసం పాట్లు

సూక్ష్మ పోషకాల లోపంతో పంటలకు నష్టం వాటిల్లుతోంది. జింక్, బోరాన్, మెగ్నీషియం, గంధకం, ఇనుము, మాంగనీస్, రాగి, భాస్వరం, నత్రజని, పొటాషియం వంటి సూక్ష్మ పోషకాలు పంటలకు అవసరం. గతంలో టీడీపీ ప్రభుత్వం ఆయా సూక్ష్మ పోషకాలను రాయితీపై రైతులకు అందించింది. ఈ సీజన్‌లో నేటి వరకు సూక్ష్మ పోషకాల పంపిణీ చేపట్టలేదు. సూక్ష్మపోషకాల వల్ల కలుగుతున్న పంటల నష్టాన్ని నివారించుకోవడానికి రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. వీటి ధరలు మార్కెట్‌లో అధికంగా ఉండటంతో రైతులపై ఆర్థిక భారం పడుతోంది. పంటలకు తక్షణావసరంగా ఉన్న సూక్ష్మ పోషకాలను రాయితీపై అందించాలని రైతులు కోరుతున్నారు.



మిరప కల్లాలపై కప్పే పట్టలు

అమరవీరుల దినానికి ఏర్పాట్లు

- పట్టణ పోలీసుస్టేషన్ ప్రాంగణంలో నిర్వహణ

బాపట్ల, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): పట్టణ పోలీసుస్టేషన్ ప్రాంగణంలో సోమవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. భారీవర్షాలతో జిల్లాపోలీసు కార్యాలయ ప్రాంగణంలోని పరేడ్‌గ్రౌండ్‌లో నీరు నిలిచింది. దీంతో ఈ ఏడాది వేదికను మార్చారు. ఈ క్రమంలో పట్టణ పోలీసుస్టేషన్ ప్రాంగణంలో వేడుకలను నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. దీంతో పోలీసులు ఇక్కడ పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. ఎస్పీ తుషార్ డూడీతోపాటు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హా జరై అమరవీరులకు నివాళులు అర్పిస్తూ ప్రసంగిస్తారని అధికారులు తెలిపారు.



పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది

6

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి

ఎట్టకేలకు స్కూల్ గ్రాంట్ విడుదలకు గ్రీన్ సిగ్నల్

20 క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల

అద్దంకి కేంద్రంగా రెవెన్యూ డివిజన్

నియోజకవర్గ కేంద్రం నుంచి మరో మెట్టుపైకి

అద్దంకి, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): రెడ్డిరాజుల రాజధానిగా.. నియోజకవర్గ కేంద్రంగా ఉన్న అద్దంకి మరో మెట్టు పైకి అడుగు పడుతుంది. ఒకప్పుడు తాలూకా కేంద్రంగా ఉన్న అద్దంకి, మండల వ్యవస్థ వచ్చిన తర్వాత స్థాయి తగ్గి మండలానికే పరిమితమైంది. గత వైసీపీ పాలనలో కొత్త జిల్లాల ఏర్పాటు జరిగింది. పక్క పక్కనే ఉన్న బాపట్ల, చీరాలను రెవెన్యూ డివిజన్లుగా చేసే అవకాశం ఉండదని, అద్దంకి లేదా మార్టూరు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అవుతుందని భావించారు. అయితే వాటిని పట్టించుకోకుండానే ప్రభుత్వం బాపట్ల, చీరాలతో రెండు రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత రేపల్లె కేంద్రంగా మరో రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేశారు. జిల్లా ఏర్పాటు సమయంలో అద్దంకి నియోజకవర్గాన్ని చీరాల డివిజన్‌లో కలిపారు. అటు జిల్లా కేంద్రం, ఇటు రెవెన్యూ డివిజన్ పరంగా అద్దంకి నియోజకవర్గం దూరమైంది. అయినా గత వైసీపీ ప్రభుత్వం అద్దంకి ప్రాంతంపై చిన్న చూపే చూసిందన్న భావన ప్రజల్లో నెలకొంది.

మంత్రి దృష్టి సారించడంతో కసరత్తు మొదలు

మార్కాపురం కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేస్తామని, అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను మళ్లీ ప్రకాశం జిల్లా పరిధిలో చేరుస్తామని అటు చం ద్రబాబు, ఇటు పవన్‌కల్యాణ్ ఎన్నికల్లో హామీ ఇచ్చారు. అయితే కొత్త జిల్లా ఏర్పాటు ఒకింత ఆలస్యమైనా ముందుగా అద్దంకి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు వైపు అడుగులు వేగంగా పడుతున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో డీఎస్పీ కార్యాలయం, ఆస్పత్రి స్థాయి పెంపు, ప్రస్తుతం ఉన్న తాత్కాలిక ఎంవీఐ కార్యాలయం స్థానంలో పూర్తి స్థాయిలో కార్యాలయం ఏర్పాటుపై కూడా మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టి సారించినట్లు తెలుస్తోంది. వీలైనంత త్వరగా ఆయా కార్యాలయాలను ఏర్పాటు చేయించే ఉద్దేశంతో ఉన్నత స్థాయిలో కదలిక తెచ్చినట్లు సమాచారం.

అద్దంకి పట్టణం వ్యూ





దరఖాస్తుల ఆహ్వానం

పెదకాకాని, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎంఎస్సీ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అండ్ పొల్యూషన్ కంట్రోల్ (వాటర్, ఎనర్జీ, ఆయిల్, గ్యాస్) కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విభాగాధిపతి ఆచార్య పి.బ్రహ్మాజీరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సులో ప్రవేశాలు పొందేందుకు బీఎస్సీ, బీటెక్ పూర్తి చేసి ఉండాలని పేర్కొన్నారు. ఆయా కోర్సుల్లో ఏ బ్రాంచ్‌లో ఉత్తీర్ణులైన కూడా అర్హత కల్పిస్తామని తెలిపారు. కోర్స్ ఫీజు రూ.20 వేలుగా నిర్ణయించినట్లు తెలిపారు. వివరాలకు 9441924560 సంప్రదించవచ్చునని చెప్పారు.

కిలో గంజాయి స్వాధీనం

తెనాలి క్రైం, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): స్థానిక కబేళా సెంటర్ వద్ద గంజాయి కలిగి ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు వన్ టౌన్ సీఐ వి.మల్లికార్జునరావు తెలిపారు. ఆదివారం కబేళా సెంటర్ వద్ద నిఘాలో ఉన్న పోలీసులకు అనుమానాస్పదంగా సంచరిస్తున్న గౌడ కాలనీకి చెందిన నీలం సాయితేజను అదుపులోకి తీసుకుని విచారించగా అతని వద్ద 1.35 కిలోల గంజాయి లభించిందన్నారు. ఇతనితోపాటు గంజాయి అమ్మకాలు సాగిస్తున్న ముఠా సభ్యులను కూడా త్వరలో అదుపులోకి తీసుకుంటామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బీటెక్ విద్యార్థి మృతదేహం లభ్యం

తెనాలి రూరల్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): స్నేహితులతో వచ్చి కొమ్ముమూరు కాలువలో ప్రమాదవశాత్తూపడి గల్లంతైన గుంటూరు కేవీసీ కాలనీకి చెందిన గుంజి రవీంద్ర (20) మృతదేహం ఆదివారం కాకుమాను వద్ద లభించినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి సమగ్ర వైద్యశాలకి తరలించినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

బొల్లాపల్లి, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): మేళ్ళవాగు శివారు శ్రీ చక్రా ఫ్యాక్టరీ సమీపాన ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారంపూడి ఆదినారాయణ కాలనీకి చెందిన పేరుబోయిన శివ(23) మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు.. ఆటో కారంపూడి నుంచి మేళ్లవాగు వెళ్తుంది. ఎదురుగా వస్తున్న కారు, ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న మరో ఆటో కారుపైకి దూసుకు వెళ్లడంతో కారులో ఉన్న శివ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలో ఉన్న 10 మందికి గాయాలు అయ్యాయి. వైద్యం కోసం నరసరావుపేట తరలించినట్లు ఎస్‌ఐ ఎ.బాలకృష్ణ తెలిపారు.

విద్యుదుత్పత్తి నిలిపివేత

రెంటచింతల, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): సాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు నుంచి దిగువన ఉన్న పులిచింతలకు ఎగువన ఉన్న సాగర్ నుంచి వచ్చిన నీటిని వచ్చినట్లు విడుదల చేస్తున్నట్లు ఎస్ఈ కె.వెంకటరమణ, ఈఈ సుబ్రహ్మణ్యం ఆదివారం చెప్పారు. ప్రాజెక్టుకు చెందిన 14 గేట్లలో 11 గేట్లను 3 మీటర్లు, 3 రేడియల్ క్రస్ట్‌గేట్లను 4 మీటర్ల మేర ఎత్తి 2,36,818 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నామన్నారు. ఉదయం నుంచి విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశామని అయితే శనివారం అర్ధరాత్రి వరకు 0.9042 ఎంయూల విద్యుత్ తయారైందన్నారు.

టిప్పర్లు రోడ్డెక్కాలంటే.. ముడుపులు చెల్లించాల్సిందే

- కొందరు బ్రేక్ ఇన్‌స్పెక్టర్ల బలవంతపు వసూళ్లు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నెలకు రూ. 3 కోట్లకు పైనే


పేరేచర్ల ప్రాంతంలో ఓవర్ లోడ్‌తో వెళ్తున్న టిప్పర్

మేడికొండూరు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా రవాణా శాఖలో రాబందులు రాజ్యమేలుతున్నాయి. కొందరు అవినీతి అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా టిప్పర్లు రోడ్డెక్కాలంటే ముడుపులు చెల్లించాల్సిందే లేదంటే కేసులు, భారీ జరిమానాలతో చెలరేగిపోతున్నారు. అడిగేవాడే లేడన్నట్టుగా రవాణా శాఖలోని కొందరు బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా టిప్పర్ల నుంచి నెలకు మూడు కోట్లకు పైగా వసూలు చేస్తున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఉమ్మడి జిల్లాలో దాదాపుగా 4 వందల నుంచి 5 వందల వరకు టిప్పర్లు తిరుగుతున్నాయి. వీటిలో అత్యధికంగా మేడికొండూరు మండలం, పేరేచర్ల నుంచి స్టోన్ క్రషర్ మెటల్ లోడ్ చేసుకొని జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వెళ్తుంటాయి. వాహనాల తనిఖీ అధికారులు వివిధ రహదారుల్లో ఆపి డ్రైవర్ లైసెన్స్, పర్మిట్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ వంటి పత్రాలతోపాటు అధిక బరువు (ఓవర్‌లోడ్)ను తనిఖీ చేస్తున్నారు. ఎక్కువ శాతం టిప్పర్లకు పత్రాలన్నీ సక్రమంగానే ఉంటాయి. వీరి దృష్టి అంతా ఓవర్‌లోడ్‌పైనే ఉంటుంది. ఈ ఓవర్ లోడ్ తనిఖీ అధికారులకు వరంగా మారింది. నామమాత్రంగా ఓవర్ లోడ్ ఉన్నా భారీ జరిమానాలు విధిస్తున్నారు. అంతేకాకుండా టిప్పర్లను ఆయా ప్రాంత పోలీసు స్టేషన్‌లకు పంపుతుంటారు. జరిమానా చెల్లించి తిరిగి టిప్పర్లను తీసుకెళ్లాలంటే టిప్పర్ యజమానులకు చుక్కలు చూపిస్తారు. కేసులు, జరిమానాలు తాము భరించలేమని టిప్పర్ల యజమానులు మొరపెట్టుకోవడంతో, ప్రతి నెలా ఒక్కో టిప్పర్‌కు నిర్ణీత మొత్తాన్ని చెల్లిస్తే మీపై ఎటువంటి కేసులు రాయమని, ఓవర్ లోడ్‌తో ఉన్నా మీ వైపు కన్నెత్తి చూడమని కొందరు బ్రేక్ ఇన్‌స్పెకర్లు చెప్పడంతో ఈ ఒప్పందానికి టిప్పర్ల యాజమాన్యం అంగీకరించి ప్రతి నెలా అధికారులు చెప్పిన విధంగా మధ్యవర్తులకు చెల్లిస్తున్నారు. టిప్పర్ తిరిగినా తిరగక పోయినా నెలవారి కప్పం కట్టాల్సిందే. లేదంటే ఓవర్ లోడ్ జరిమానా విధించడం పరిపాటిగా మారింది. కొన్నేళ్ల క్రితం ప్రారంభమైన నెలవారీ చెల్లింపుల పర్వం నేటికీ నిరాటంకంగా కొనసాగుతుంది. ఏడేళ్ల క్రితం టిప్పర్‌కు రూ.3 వేలు, రూ. 4 వేలు చెల్లించేవారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ముగ్గురు బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు వసూళ్లే లక్ష్యంగా బరితెగించారు. టిప్పర్‌కు రూ.35 వేలు, రూ.40 వేలు ఇస్తేనే తిరుగుతాయని, లేదంటే మూలన పెట్టుకోండని బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు హుకుం జారీ చేశారు. ఇంత మొత్తం మేము ఇవ్వలేమని ప్రజాప్రతినిధుల ద్వారా ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని టిప్పర్ల యజమానులు చెబితే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని నిర్లక్ష్యంగా చెప్పారని తెలిసింది. ఇక్కడ పోస్టింగ్ కోసం లక్షల్లో చెల్లించామని అవన్నీ సంపాదించుకోవాలి కదా అని అధికారులు తేల్చి చెప్పడంతో చేసేది లేక ప్రతి నెలా ఆమొత్తం చెల్లిస్తున్నారు. ప్రభుత్వం మారినా వీరి ఆగడాలు ఆగకపోవడంతో ఏమి చేయాలో తెలియక టిప్పర్ యాజమానులు ఆవేదన చెందుతున్నారు.

అధికారులకు వరంగా మారిన జీపీఎస్

ఉమ్మడి గుంటూరు జిల్లాలో తిరుగుతున్న టిప్పర్లకు జీపీఎస్ సౌకర్యం ఉందని చెబుతున్నారు. అధికారులు ఎక్కడ ఉన్నా జీపీఎస్ సౌకర్యంతో టిప్పర్‌లు ఏ రహదారిలో తిరుగుతున్నాయో వారికి తెలిసి పోతుండటం వారికి వరంగా మారింది. ప్రతి నెలా ముడుపులు చెల్లిస్తున్న వారి జాబితాలో లేని టిప్పర్లను జీపీఎస్ ద్వారా గుర్తించి అవి ఉన్న ప్రాంతానికి వెళ్లి కేసులు నమోదు చేస్తున్నారు. బ్రేక్ ఇన్‌స్పెక్టర్ల వద్ద పనిచేసే కానిస్టేబుళ్లను పంపి ప్రతి నెలా ముడుపులు వసూళ్లు చేస్తున్నారు.

వేధింపులు ఆపండి

అధికారుల వేధింపులు, బలవంతపు వసూళ్లు ఆపాలని ఈ ప్రాంత టిప్పర్ల యాజమాన్యం ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులతో మొరపెట్టుకుంటున్నారు. ఇసుక రవాణాలో ఓవర్ లోడ్ కేసులు ఎత్తి వేస్తామని సీఎం ప్రకటించిన విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. రహదారులు దెబ్బతినకుండా ఓవర్ లోడ్ ఆంక్షలు విధించినా అవి ఎక్కడా అమలు కావడం లేదని, అవినీతి అధికారులకు మినహా ఈ ఆంక్షల వల్ల ఉపయోగం లేదని అంటున్నారు. ఓవర్ లోడ్ పరిమితి ఉన్నదాని కన్నా కొంత సడలింపు ఇస్తే గ్రీన్ టాక్స్ రూపంలో ప్రతి నెలా కొంత మొత్తం చెల్లించే విధంగా ప్రభుత్వ పెద్దలు ఆలోచించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. దీని వల్ల ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది, తమకు అధికారుల వేధింపులు తప్పుతాయని చెబుతున్నారు.

ఎట్టకేలకు స్కూల్ గ్రాంట్ విడుదలకు గ్రీన్ సిగ్నల్

- మంత్రి లోకేశ్ చొరవతో తీరనున్న నిధుల కొరత
- రెండు విడతల్లో విడుదలకు ఏర్పాట్లు


మున్సిపల్ కార్పొరేషన్ స్కూల్

గుంటూరు(విద్య), అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ కోసం స్కూల్ గ్రాంట్ విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాశాఖ మంత్రి లోకేశ్ చొరవతో త్వరలో స్కూల్ గ్రాంట్ నేరుగా హెచ్‌ఎంల ఖాతాల్లో జమ కానుంది. ఉమ్మడి జిల్లాలోని జడ్పీ స్కూల్, ప్రభుత్వ, మోడల్ స్కూల్స్, స్కూల్ కాంప్లెక్స్‌లకు మొదటి విడత గ్రాంట్ మంజూరుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. రెండు, మూడు రోజుల్లో పాఠశాలల హెచ్‌ఎంల అకౌంట్స్‌లో నిధులు జమ చేయనున్నట్లు పాఠశాల విద్యాశాఖ నుంచి జిల్లా అధికారులకు సమాచారం అందింది. ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ, జడ్పీ, మోడల్ స్కూల్స్, మండల పరిషత్ స్కూల్స్ దాదాపు 4725పైగా ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో దాదాపు 5.35 లక్షల మంది విద్యార్థులు 1 నుంచి 10వ తరగతి వరకు విద్యాభ్యాసం చేస్తున్నారు. స్కూల్ గ్రాంట్ కింద కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ కలిపి పాఠశాలల హెచ్‌ఎం అకౌంట్స్‌లో ఏటా జూన్, జులై నెలల్లో జమ చేస్తారు. ఈ నిధులను పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణ, ఎలక్ట్రికల్, స్టేషనరీ, కంప్యూటర్ రిపేర్లు, మంచినీరు వంటి వాటి కోసం వినియోగిస్తారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా రూ.10వేల నుంచి రూ. లక్ష వరకు గ్రాంట్ మంజూరు చేస్తారు.

గత ప్రభుత్వ నిర్వాకంతో..

ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ కోసం గత ప్రభుత్వం 2020లో ఒక్కసారి మాత్రమే నిధులు విడుదల చేసింది. తరువాత నిధులు విడుదల చేయడం నిలిపివేసింది. ఫలితంగా పాఠశాలల నిర్వహణ కష్టతరంగా మారింది. అత్యవసర ఖర్చుల కోసం హెచ్‌ఎంలు సొంత నిధులు వెచ్చించాల్సిన దుస్థితి.

నిధులు విడుదలకు చర్యలు హర్షణీయం

పాఠశాలల నిర్వహణ కోసం ప్రభుత్వం నిధులు విడుదలకు చర్యలు తీసుకోవడం హర్షణీయమని ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు తిరుమలేష్ పేర్కొన్నారు. నాలుగైదు రోజుల్లో తొలి విడతగా మొత్తం రావాల్సిన నిధుల్లో సగం విడుదల అయ్యే అవకాశం ఉందని, నిధులు నేరుగా హెచ్‌ఎం అకౌంట్స్‌లో జమ చేస్తారని తెలిపారు. ఈ నిధులు పాఠశాలల్లో ముఖ్యమైన పనుల కోసం వినియోగిస్తామని తెలిపారు.

చోరీ కేసులో నిందితులు అరెస్టు


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ నాగేశ్వరరావు, సీఐ ఎంవీ చరణ్, ఎస్‌ఐలు వంశీకృష్ణ, సమంద్ర వలి

నరసరావుపేట లీగల్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): గంజాయి, మోటారు సైకిల్ చోరీ, బంగారు నగల అపహరణ తదితర కేసుల్లో 8 మంది నిందితులను అరెస్టు చేసినట్లు నరసరావుపేట డీఎస్పీ కె.నాగేశ్వరరావు ఆదివారం తెలిపారు. మొదటి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పట్టణానికి చెందిన షేక్ ఖాదర్‌వలి, షేక్ సుభాని, మేరమెట్ల గణేష్‌కుమార్, షేక్ సుభాని అలియాస్ చింతపల్లి సుభాని, సాధినేని అశోక్ కుమార్ గతంలో వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్నారు. వీరు గంజాయికి అలవాటు పడి షేక్ అష్రఫ్, షరీఫ్, సాదిక్‌ల సహాయంతో వైజాగ్ నుంచి గంజాయి తీసుకువచ్చి పట్టణంలోని ఎస్ఎస్ఎన్ కళాశాల పక్కన గల శ్మశానవాటికలో దాచినట్లు తెలిపారు. పల్నాడు జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఎస్‌ఐ షేక్ సమంద్ర వలికి వచ్చిన సమాచారం మేరకు ఆయన మొదటి పట్టణ సీఐ ఎంవీ చరణ్, ఎస్‌ఐ వంశీకృష్ణ, తహసీల్దార్‌ను వెంటపెట్టుకొని సంఘటనా స్థలానికి వెళ్లారు. నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఏడు కిలోల గంజాయి, ఐదు మోటార్ సైకిళ్లు, గంజాయి రవాణాకు వినియోగించిన మూడు మోటారు సైకిళ్లు, ఒక కారును స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. వీటి విలువ సుమారు రూ 13.35 లక్షలు ఉంటుందన్నారు. కాగా ఈ కేసులో అసఫ్, షరీఫ్, సాధిక్‌లను అరెస్టు చేయాల్సి ఉందన్నారు.

ఆభరణాలు చోరీ కేసులో..

శ్రీరామపురంలో ఓ మహిళ వద్ద నుంచి బంగారు నగలను చోరీ చేసిన కేసులో నిందితులైన పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం, ఎగర్లపల్లికి చెందిన చాందినీ, సత్యవతి, ముత్యాలమ్మను అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. రొంపిచర్ల మండలం కొణకంచివారిపాలెంకు చెందిన పొనుగోటి సంజనాలక్ష్మి పరుసులో ఉన్న బంగారు ఆభరణాలను చోరీ చేసినట్లు తెలిపారు. మళ్లీ ఈ నెల 20న చోరీ చేయడానికి నరసరావుపేట రాగా అరెస్ట్ చేశామని తెలిపారు.

టైపిస్ట్, స్టెనోగ్రాఫర్స్ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక


నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కార్యవర్గం

గుంటూరు సిటీ, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ టైపిస్ట్, స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా జి.మోహన్ గోపాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గుంటూరు జిల్లా అధ్యక్షుడు బి.విజయకుమార్ పర్యవేక్షణలో ఆదివారం అసోసియేషన్ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు ఈ ఎన్నికలు నిర్వహించారు. కార్యదర్శిగా బీసీ శంకర్ నాయక్, కోశాధికారిగా బి.సురేష్ బాబు, సహాధ్యక్షులుగా ఏసుబాబు, ఉపాధ్యక్షులుగా చెన్నారావు, బి.బ్రహ్మానందరెడ్డి, వి.చంద్రశేఖర్, మహమ్మద్ జాకీర్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎస్ఎస్‌కే శర్మ, జి.ప్రాణేశ్వరావు, వి.రామకృష్ణ, కె.మురళి, కార్యదర్శులుగా కె.అరుణ్ కుమార్ మహమ్మద్ అలీ, ఎస్‌కే నజీర్ అహ్మద్, ఎం.సుధాకర్, క్రీడా కార్యదర్శిగా యు .ప్రవీణ్ కుమార్, మహిళా ప్రతినిధులుగా వాణిశ్రీ, దీప ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా సీహెచ్ నాగభూషణం, పి.శివరామకృష్ణ వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని బొకేలు, పూలమాలలతో సత్కరించారు.

చలపతి ఫార్మసీ తెలుగు రాష్ట్రాల చెస్ పోటీలు

తాడికొండ, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): లాం చలపతి ఫార్మసీ కళాశాలలో రెండు తెలుగు రాష్ట్రాల చెస్ పోటీలు ఆదివారం ప్రారంభమైయ్యాయి. లాం చలపతి ఫార్మసీ కళాశాల, ఆనంద్ చెస్ వింగ్స్ సంయుక్తంగా ఓపెన్ చెస్ పోటీలను నిర్వహించింది. చెస్ పోటీలను రాష్ట్ర చదరంగం అధ్యక్షులు వి.సత్యనారాయణ, కార్యదర్శి వై.సుమన్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 232 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. ఏడు రౌండ్లలో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి రూ.80 వేలు నగదు బహుమతి అందజేస్తున్నట్లు తెలిపారు. చెస్ పోటీలకు మామిడాల గోపినాథ్ ఆర్బిటర్గా వ్యవహరించారు. కార్యక్రమంలో చలపతి ఫార్మసీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


చెస్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

ఆవాస్-2024పై ప్రాంతీయ శిక్షణ శిబిరం

- నేడు, రేపు జిల్లాలో నిర్వహణ
- హాజరుకానున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ ఐఏఎస్‌లు

గుంటూరు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ కింద ఆవాస్-2024 యాప్‌పై హౌసింగ్ అధికారులు, ఉద్యోగుల్లో సామర్థ్యం పెంచేందుకు ప్రాంతీయ స్థాయి శిక్షణ శిబిరం సోమవారం జరగనుంది. సోమ, మంగళవారంలో జరిగే ఈ ఉన్నతస్థాయి శిక్షణ శిబిరానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ ఐఏఎస్ అధికారులు హాజరు కానున్నారు. గుంటూరు నగరంలోని రింగురోడ్డులో ఉన్న ఐటీసీ వెలకం హోటల్‌లో జరగనున్న ఈ శిక్షణ కార్యక్రమం కోసం గృహనిర్మాణ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. మంగళవారం పూర్తిగా క్షేత్ర పరిశీలనకు షెడ్యూల్‌ని కేటాయించారు. కేంద్రంలో నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాన మంత్రి అయిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో కచ్చా ఇళ్లల్లో నివసిస్తున్న వారందరికీ పక్కా ఇళ్లు నిర్మించాలని నిర్ణయించారు. ఇందుకోసం ఆవాస్-2024 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అధికారుల్లో సామర్థ్యం పెంచేందుకు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా కేంద్రం నుంచి ఆదేశాలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం గుంటూరుని ఎంపిక చేసింది. సోమవారం ఉదయం 9 నుంచి 9.45 గంటల వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. కేంద్రం, ఎన్ఐఆర్‌డీ... కేంద్రం, ఎస్ఐసీ, రాష్ట్రాలు, జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరు కానున్నారు. అనంతరం ఏపీఎస్‌హెచ్‌సీఎల్ ఎండీ పి.రాజబాబు స్వాగతోపన్యాసం చేస్తారు. ఉదయం 10 నుంచి 10.15 గంటల వరకు వర్క్‌షాపు నిర్వహణ లక్ష్యం గురించి కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ జి.ప్రసాద్ వివరిస్తారు. అనంతరం హౌసింగ్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అజయ్‌జైన్ రాష్ట్రంలో అమలు జరుగుతున్న గృహ నిర్మాణ కార్యక్రమాలపై ప్రసంగిస్తారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సెక్రెటరీ శైలేష్‌కుమార్ సింగ్ కీలకోపన్యాసం చేస్తారు. ఆ తర్వాత రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రసంగిస్తారు. పీఎంఏవై గ్రామీణ్‌పై రాష్ట్ర ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజంటేషన్ సమర్పిస్తుంది. కొత్త నిబంధనలు, పీఎంఏవై గ్రామీణ్, పీఎం-జన్‌మన్ లక్ష్యాలను కేంద్ర ప్రభుత్వ సీనియర్ ఐఏఎస్ అధికారి శక్తికాంత్ సింగ్ చర్చిస్తారు. ఆవాస్-2024 యాప్‌లో జరిగిన సాంకేతిక మార్పులు, ఇళ్ల నిర్మాణంలో వినియోగించాల్సిన బీఐఎస్ సర్టిఫైడ్ సామగ్రి, హడ్కో ప్రజంటేషన్, గ్రామీణ ఇళ్ల నిర్మాణంలో సుస్థిర విధానాలు, తెలంగాణ, ఒడిశా, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ప్రజంటేషన్లు జరగనున్నాయి. మంగళవారం గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి పీఎంఏవై గ్రామీణ్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తారు.

చట్టపరమైన సహాయం అందించడమే లక్ష్యం

- ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిలరి



గుంటూరు(విద్య),అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రోబోనో క్లబ్ పథకం ద్వారా న్యాయ సేవలను అందించడంలో ఉన్న అంతరాలను తగ్గించి, ప్రజలకు చట్టపరమైన సహాయం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం, న్యాయవర్గాలు కలిసి పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిలరి అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ లా డిపార్ట్‌మెంట్, మినిస్ట్రీ ఆఫ్ లా అండ్ జస్టిస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో న్యాయబంధు పథకం కింద "ప్రోబోనో క్లబ్"ను విజ్ఞాన్ యూనివర్సిటీలో ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిలరి మాట్లాడుతూ ఈ క్లబ్ ప్రారంభం ద్వారా న్యాయ విద్యనభ్యసించే విద్యార్థులు సామాన్య ప్రజలకు, ముఖ్యంగా పేదలకు చట్టపరమైన సహాయం ఉచితంగా అందించడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో అమరావతిలోని ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, జిల్లా అండ్ సెషన్స్ జడ్జి ఎం.బబిత, గుంటూరులోని 4వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఆర్.శరత్ బాబు, ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ డెప్యూటీ సెక్రటరీ (సీనియర్ సివిల్ జడ్జి) డాక్టర్ హెచ్.అమర రంగేశ్వరరావు, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ పి.లీలావతి, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, డైరక్టర్లు, విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు శ్రీనిలయం ప్రారంభం


బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న యర్రా నాగేశ్వరరావు, రమేష్ కృష్ణచంద్ర

గుంటూరు మెడికల్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): అత్యాధునిక వసతులతో, ఆహ్లాదకర వాతావరణంలో సీనియర్ సిటిజన్స్‌కు శ్రీనిలయం పేరుతో సీనియర్ సిటిజన్స్ కంఫర్ట్ హోం, ఫ్యామిలీ రిక్రియేషన్ సెంటర్‌ను అందుబాట్లోకి తీసుకువస్తున్నట్లు కాకతీయ కన్వెన్షన్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ యర్రా నాగేశ్వరరావు, కార్యదర్శి కొత్తపల్లి రమేష్ కృష్ణచంద్ర తెలిపారు. రాజధాని అమరావతి సమీపంలో మోతడక వద్ద రూ. 30 కోట్ల వ్యయంతో ఏడు అంతస్తులతో నిర్మించిన శ్రీనిలయంను ఈ నెల 22న మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రారంభిస్తున్నట్లు వారు వివరించారు. దీనికి సంబంధించిన బ్రోచర్లను ఆదివారం గుంటూరులో ఆవిష్కరించారు. ప్రవేశాలు నవంబరు నెల నుంచి ప్రారంభిస్తున్నట్లు డాక్టర్ యర్రా నాగేశ్వరరావు, రమేష్ కృష్ణచంద్ర వెల్లడించారు. కోశాధికారి దామచర్ల శ్రీనివాసరావు, సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు జీవీ రాయుడు, సభ్యులు ప్రత్తిపాటి సురేష్, కొర్రపాటి రామారావు, గోరంట్ల పున్నయ్య చౌదరి, గంటా పున్నారావు, నాగ మల్లేశ్వరరావు, రావి గోపాలకృష్ణ, నాగార్జున, రవీంద్ర, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి



గుంటూరు, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను తెలుగుదేశం పార్టీ ఖరారు చేసింది. ఆ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు కూటమిగా ఏర్పడి పోటీ చేయడంతో టీడీపీ ముఖ్య నేతలు కొందరు సీట్లు కోల్పోవాల్సి వచ్చింది. పొత్తులో భాగంగా తెనాలి సీటు జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌కు దక్కింది. ఆ కారణంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో కీలక నేత, మాజీ మంత్రి, తెనాలి మాజీ ఎమ్మెల్యే అయిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఆ సీటును త్యాగం చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం ఆయనకు ఆ సమయంలో గట్టి హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం ఆయన్ను కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారు చేసింది.

వ్యక్తిపై ఇసుక మాఫియా దాడి

మంగళగిరి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠా ఓ వ్యక్తిపై దాడికి తెగబడింది. సేకరించిన వివరాల ప్రకారం... మంగళగిరి, తాడేపల్లి ప్రాంతాల్లోని ఇసుక సీనరేజీల్లో కొన్ని శక్తులు అక్రమ రవాణాకు పాల్పడుతున్నాయి. తాడేపల్లికి చెందిన రౌడీషీటర్ హరికృష్ణ, విజయవాడ కృష్ణలంకకు చెందిన రామకృష్ణ ఈ తరహా అక్రమాలకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ అక్రమ వ్యవహారంపై ఎర్రబాలెం గ్రామానికి చెందిన బెల్లం సురేశ్ అనే వ్యక్తి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్టు తెలిసింది. దీంతో అక్కసు పెంచుకున్న హరికృష్ణ, రామకృష్ణ ఈ నెల 18వ తేదీ రాత్రి సురేశ్ రామచంద్రాపురం రోడ్డులో ఉన్నట్టు తెలుసుకుని తమ అనుచరులతో కలిసి కార్లలో వెళ్లారు. తమపై అధికారులకు ఫిర్యాదు చేస్తావా అంటూ సురేశ్‌పై విచక్షణారహితంగా దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన సురేశ్ మంగళగిరి రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సురేశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. హరికృష్ణ, రామకృష్ణలను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్టు రూరల్ ఎస్‌ఐ చిరుమామిళ్ల వెంకట్ తెలిపారు. నిందితులిద్దరిపైనా మంగళగిరి, తాడేపల్లి పోలీసు స్టేషన్లలో అనేక కేసులు ఉన్నాయని చెప్పారు.

ప్రకాశం బ్యారేజికి భారీగా వరద నీరు


ప్రకాశం బ్యారేజ దిగువకు విడుదల అవుతున్న వరదనీరు

తాడేపల్లి టౌన్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి భారీగా పెరుగుతోంది. ఎగువన ఉన్న పులిచింతల ప్రాజెక్టు ప్రధాన వాగుల నుంచి 1,62,689 క్యూసెక్కుల వరద నీరు ఆదివారం ప్రకాశం బ్యారేజి వద్దకు చేరుతున్నట్టు నీటిపారుదల శాఖ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా 20 గేట్లను 4 అడుగులు, 50 గేట్లను 3 అడుగుల మేర ఎత్తి దిగువకు 1,57,250 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అలాగే తూర్పు డెల్టా కాలువలకు 3923 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టా కాలువకు 1516 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్టు జేఈ తెలిపారు. దిగువ నదీతీర ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

20 క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల

మాచర్ల రూరల్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు వరద నీరు పోటెత్తడంతో ప్రాజెక్ట్ అధికారులు ఆదివారం 20 క్రస్ట్‌గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. 14 గేట్లను 5 అడుగులు, 6 గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 2,02,404 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కాగా నాగార్జున సాగర్ నీటి మట్టం 589.60 అడుగులు ఉంది. ఇది 310.84 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 5496 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 6173, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 29,070, 20 క్రస్ట్‌గేట్ల ద్వారా 2,02,404, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2400, ఎల్ఎల్‌సీ ద్వారా 400, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్ 2,31,474 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. కాగా శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 2,32,110 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో ఆదివారం 42.16 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 2,39,417 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ప్రాజెక్టు వద్ద 2,38,720 క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతుంది. వీటిలో 16వేల క్యూసెక్కుల నీరు పవర్ జనరేషన్ ద్వారాను, ఏడు గేట్ల ద్వారా విడుదల అవుతున్నాయి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.15 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	135, 145,155
చికెన్ విత్ స్కిన్	260.00
చికెన్ స్కిన్ లెస్	270.00



వధువు కావలెను

➡ 40 సం॥లు గల ముస్లిం యువకుడు స్వంత వ్యాపారం, ఆస్తి పరునకు 35-38 వయస్సు గల సాంప్రదాయ యువతి కావలెను. సంప్ర॥ సెల్ : 9440986 978. AJG-203510

రియల్ ఎస్టేట్

భవానీ రియల్ ఎస్టేట్

➡ నవ్యాంధ్ర రాజధాని, కంతేరు, కొప్పురావూరు, కాజా, నంబూరు, వెనిగండ్ల, జనచైతన్య, రాజధానిలో ఫ్లాట్లు, పొలాలు, అమ్మదలచిన, కొనదలచిన సంప్ర॥ 7989151234. AJG-203502

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

➡ బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర : 88024 89999 AJB-194309

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు

ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు

99854 03281

సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ళ	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	98852 71281
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	91103 23914
ప్రత్తిపాడు	63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె

ముగిసిన నాంచారమ్మ తల్లి కొలుపులు

కర్లపాలెం, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం మండల దమ్మనవారిపాలెం గ్రామంలో ఆదివారం గ్రామదేవత శ్రీ నాంచారమ్మ తల్లి కొలుపులు ముగిశాయని నిర్వాహకులు తెలియజేశారు. ఈసందర్భంగా భక్తులు అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకున్నారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించుకున్నారు.

నేడు టీడీపీ విస్తృత స్థాయి సమావేశం

వేమూరు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు వేమూరులోని లక్ష్మీ పద్మావతి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు పార్టీ ప్రతినిధులు తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు హాజరవుతారని, నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

వరద బాధితులకు దుస్తులు పంపిణీ

కొల్లూరు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : వరద బాధితులకు విశ్రాంత ఆర్ఎస్ అధికారి అప్పికట్ల భరత్‌భూషణ్ దుస్తులు పంపిణీ చేశారు. మండల పరిధిలోని చిలుమూరులో 350 మందికి దుప్పట్లు, చీరలు, కండువాలు, లుంగీలు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్ టి.బాబురావు, గ్రేస్ ఫౌండేషన్ అధినేత రాజు, దళిత మహాసభ ప్రధాన కార్యదర్శి బాబురావు, న్యాయవాది సుద్దపల్లి మురళీధర్, యడ్లపల్లి రవికిరణ్, కంభం రమేష్, తోడేటి దివ్య సాగర్, జైభీమ్ దళితసేన రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జునరావు, సంఘం పెద్దలు పాల్గొన్నారు.

నారాయణరెడ్డికి అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభా అవార్డు



వి.నారాయణరెడ్డి

పిట్టలవానిపాలెం, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఖాజీపాలెం కెవిఆర్ కెవిఆర్ అండ్ ఎంకేఆర్ డిగ్రీ కళాశాల రాజకీయ శాస్త్రం అధ్యాపకుడిగా పని చేస్తున్న వి.నారాయణరెడ్డి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం, మాజీ రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్ గుంటూరువారి సౌజన్యంతో గుంటూరులోని ఏసీ కళాశాల సమావేశం హాలులో వి.నారాయణరెడ్డి ఈనెల 25వ తేదీన ఈ అవార్డును అందుకోనున్నారు.

22 నుంచి ఆధార్ మొబైల్ క్యాంప్

పిట్టలవానిపాలెం, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 22న మంతెనవారిపాలెం, భవనంవారిపాలెంలో, 23న పిట్టువారిపాలెం, పిట్టలవానిపాలెంలో, 24న ఖాజీపాలెం, జీఎన్‌పాలెంలో, 25న పోతనకట్టవారిపాలెం, అల్లూరు గ్రామపంచాయతీలలోని సచివాలయాలలో, పాఠశాలలలో ఆధార్ మొబైల్ క్యాంప్‌లు జరుగుతాయని ఎంపీడీవో ఐ.సత్యనారాయణ తెలిపారు. షేక్ ఇమ్రాన్, షేక్ నూరుల్లా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని ఆయన చెప్పారు. వివరాలకు గ్రామపంచాయతీల కార్యదర్శులు ముందుగా గ్రామాలలో దండోర ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు. వివరాలకు 62811 12593, 91546 63561 నెంబర్ల సంప్రదించు. తెలిపారు.

రీసర్వే పూర్తయిన గ్రామాల్లో గ్రామ సభలు

వేమూరు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలో రీసర్వే పూర్తి చేసిన గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సుశీల తెలిపారు. 22వ తేదీన పులిచింతలపాలెం గ్రామానికి చెందిన రైతులకు పోతుమర్రు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, 23న పోతుమర్రు గ్రామ రైతులు అదే గ్రామ పంచాయతీ వద్ద, 24న బలిజేపల్లి గ్రామ సచివాలయం వద్ద రైతులకు గ్రామసభలు నిర్వహిస్తామని తెలిపారు. భూ యజమానులైన రైతులకు ఎదురయ్యే సమస్యలు పరిష్కరించుకునేందుకు అర్జీలు స్వీకరించబడతాయన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

అమృతలూరు, అక్టోబరు 20 (అంధ్రజ్యోతి) : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఆదివారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. మండల పరిధిలోని పాంచాళవరం గ్రామానికి చెందిన దాసరి జయమ్మ గృహం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయిందని బాధితురాలు తెలిపింది. ప్రమాద సమయంలో జయమ్మ చర్చికి వెళ్ళడంతో ఇంటి తలుపులు వేసి ఉన్నాయి. స్థానికులు మంటలను అదుపుచేశారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

బాపట్ల రూరల్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : కాల్వలోకి దూకి ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బాపట్ల మండలం కొండుభొట్లవారిపాలెం గ్రామసమీపంలోని నాగరాజుకాల్వపై ఓ యువకుడు బ్రిడ్జి మీద ద్విచక్ర వాహనాన్ని ఉంచి కాల్వలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే గమనించిన జాలర్లు వెంటనే ఆ యువకుడిని రక్షించి ప్రాణాలను కాపాడారు. వెంటనే ఆ యువకుడిని వైద్యం కోసం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

బాపట్ల, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని చాకలిపాలెం రైల్వేగేటు వద్ద ఆదివారం 50 సంవత్సరాల వయసు కలిగిన ఓ వ్యక్తి పట్టాలు దాటుతుండగా చెన్నై వైపు వెళ్ళే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టింది. దీంతో సదరు వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రైల్వే పోలీసులు ఏరియా వైద్యశాలకు తరలించారు.

షూటింగ్‌బాల్ పోటీలకు ఐలవరం విద్యార్థుల ఎంపిక

కొల్లూరు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఏడుగురు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు మాచర్ల శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు. ఈ నెల 21వరకు అనంతపురం జిల్లాలో న్నార్పల గ్రామంలో శ్రీనేతాజీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో జరిగే సెలక్షన్స్‌కు తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు అర్హత సాధించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పీడీ తుమ్మా శ్రీనివాసరెడ్డిని హెచ్ఎం శ్రీనివాసరావు, సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావులు అభినందించారు.

జలదిగ్బంధంలో జగనన్న కాలనీలు

- మౌలిక వసతులు కల్పించని గత వైసీపీ ప్రభుత్వం
- అల్లాడుతున్న ప్రజలు



బాపట్లలోని ఫ్యాడిసన్‌పేట జగనన్నకాలనీ గృహాల చుట్టూ పెద్ద ఎత్తున చేరిన వర్షపునీరు

బాపట్ల, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : జగనన్న కాలనీల ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకుని అల్లాడిపోతున్నారు. పొలాలలో స్థలాలిచ్చారు.. గృహాలు నిర్మించుకోకపోతే వెనక్కి తీసుకుంటామని బెదిరించి మరి గృహ నిర్మాణాలు చేపట్టే విధంగా వెంటపడ్డారు. అప్పులు చేసి గృహాలు నిర్మించుకొని అందులో ఉంటున్న ప్రజలకు మాత్రం కావాల్సిన కనీస అవసరాలు కల్పించటంలో గత పాలకులు తీవ్రంగా విఫలమయ్యారు. కాలనీలలో అంతర్గత రోడ్లు వేయకుండా వదిలేశారు. తాగునీటి సౌకర్యం కల్పించలేదు. డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు చేయలేదు. ఫలితంగా మూడురోజులుగా కురుస్తున్న భారీవర్షాలతో కాలనీలు మొత్తం నీటిలో చిక్కుకున్నాయి. రోడ్లపై, ఇళ్ళ చుట్టూ చేరింది. బయటకు రావాలంటే నీళ్ళగుండా రావాల్సిన పరిస్థితి దీనికితోడు చుట్టుపక్కల ఉన్న పొలాలు కూడా నీటితో నిండటంతో విషపురుగులు సైతం ఇళ్ళల్లోకి వస్తున్నాయని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని ఫ్యాడిసన్ లేఅవుట్‌లో ప్రజల పరిస్థితి కడుదయనీయంగా ఉంది. అదేవిధంగా మూలపాలెం లేఅవుట్, బేతనీకాలనీ లేఅవుట్‌లో కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉంది. ఆయా కాలనీలలో సుమారు 2 వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు. వీరికి కావాల్సిన కనీస వసతులు కల్పించకపోయినా విపత్తుల భారి నుంచి తట్టుకునే విధంగా రోడ్లు అభివృద్ధి పరిచి లేఅవుట్ మొత్తం మెరక చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గత పాలకులు నిర్లక్ష్యంగా వదిలేశారని కూటమి ప్రభుత్వంలోనైనా తమను ఆదుకోవాలని కోరుతున్నారు. పట్టణానికి శివారు ప్రాంతాలలో ఈ మూడు కాలనీలు ఉన్నాయి. నిత్యవసర వస్తువులతోపాటు వైద్యసేవలు పొందేందుకు కూడా పట్టణానికి రావాల్సి ఉంది. వాహనాలు కాలనీలోకి రావు. దీనివల్ల నడుచుకుంటూ ప్రధాన రహదారిపైకొచ్చి ఆటోలలో పట్టణానికి వెళ్ళి కావాల్సిన వస్తువులు కొనుగోలు చేసి తెచ్చుకుంటున్నారు. అధికారులు, పాలకులు కాలనీలపై దృష్టిసారించి ప్రజా అవసరాలను తీర్చాల్సిన అవసరం ఉంది.



బాపట్లలోని మూలపాలెం జగనన్నకాలనీ గృహాల మధ్య నిలిచిన వర్షపునీరు



ప్రధాన రహదారిపై ఖాళీబిందెలతో ఆందోళన చేస్తున్న మహిళలు

సమస్యలు పరిష్కరించకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తాం

- ఖాళీ బిందెలతో కాలనీ వాసుల ఆందోళన

తాగేందుకు నీరు లేవు.. నడిచేందుకు రోడ్లు లేవు.. రాత్రులు వీధిదీపాలు వెలగవు.. గత పది రోజులుగా సమస్యతో అల్లాడిపోతున్నామని ఫ్యాడిసన్‌పేట జగనన్న కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల మీద నిలిచిన వర్షపు నీరు వల్ల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని, లోతట్టు కాలనీ ఉండటం వల్ల విషపురుగులు ఇళ్లల్లోకి వస్తున్నాయని మహిళలు తెలిపారు. వీధి దీపాల విషయమై మున్సిపల్ అధికారులను అడిగితే విద్యుత్‌శాఖ వారికి చెప్పమంటున్నారని వారిని అడిగితే మున్సిపల్ అధికారులకు చెప్పమని సమస్య పరిష్కరించటంలేదన్నారు. కాలనీలో మహిళలు వర్షపునీటిలో నడుచుకుంటూ వచ్చి ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో ఆందోళన చేశారు. సోమవారం సమస్య పరిష్కారం కాకపోతే కలెక్టరేట్‌కు వెళ్ళి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

పల్లెలకు పూర్వవైభవం

- రహదారుల అభివృద్ధికి శంకుస్థాపన

రేపల్లె, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పల్లెల అభివృద్ధికి బాటలు వేస్తూ పూర్వవైభవాన్ని తీసుకువచ్చేందుకు కృషి చేస్తుందని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. రేపల్లె మండలం మృత్యుంజయపాలెం, కట్టవ,గంగడిపాలెంలో రహదారులకు పల్లెపండుగలో భాగంగా ఆదివారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్ళు పల్లెలన్ని అంధకారంలో మగ్గాయన్నారు. స్థానిక సంస్థలనుజగన్‌రెడ్డి నిర్వీర్యం చేశారన్నారు. పల్లెల అభివృద్ధికి కేటాయించాల్సిన నిధులు దుర్వినియోగం చేయటంతో పాటు గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ఎన్నికల సమయంలో హామీమేరకు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా రోడ్లు, డ్రెయిన్లు, తాగునీటికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శోభారాణి, టీడీపీ నాయకులు గుర్రం మురహరిరావు, చిప్పల పార్థసారథి, గోగినేని శ్రీనివాసరావు, ఏఈ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



మృత్యుంజయపాలెంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న అనగాని శివప్రసాద్

● కొల్లూరు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా నాలుగు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. శనివారం మండల పరిధిలోని రావికంపాడు, బొద్దులూరుపాడు, తాడిగిరిపాడు, కొల్లూరు గ్రామాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ పాల్గొని సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. రావికంపాడులో రూ.10 లక్షలు, బొద్దులూరుపాడులో రూ.10 లక్షలు, తాడిగిరిపాడులో రూ.10 లక్షలు, కొల్లూరులో రూ.40 లక్షల ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. మైనేని మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి గ్రామంలో అభివృద్ధి, సంక్షేమం కనబడుతుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో నరసింహారావు, ఈవోపీఆర్డీ సునీత, ఏపీవో లక్ష్మి, పిఆర్ఏఈ పాపారావు, సర్పంచ్, ఉపసర్పంచ్‌లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



తాడిగిరిపాడులో సిమెంట్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మైనేని మురళీకృష్ణ

● బాపట్ల, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పల్లెలకు పండుగ వచ్చిందని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ తెలిపారు. మండలంలోని జిల్లెళ్ళమూడి గ్రామంలో ఆదివారం పల్లెపండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిమెంట్ రోడ్డు నిర్మాణానికి పూజలు చేసి లాంచనంగా పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎన్.సుబ్బరాజు, కె.ఆర్.కె.నాయుడు, గండికోట పోతురాజు, గండికోట సుబ్బయ్య, షేక్.ఎనీషా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

● కర్లపాలెం, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : పల్లెపండుగ వారోత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో గణపవరం గ్రామపంచాయతీలో హిందూ శ్శాన వాటికకు వెళ్ళేందుకు సీసీ రోడ్డు నిర్మాణానికి ఆదివారం అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ శాఖాధికారులు, ఆర్అండ్ బి డిపార్ట్‌మెంట్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు సునీత, గ్రామసర్పంచ్ అంకమ్మ, ఉపసర్పంచ్ అంకిరెడ్డి రవి, జనసేన నాయకుడు చిలకల సురేంద్రబాబు, గ్రామ వార్డు మెంబర్లు, టీడీపీ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

సాహిత్యం సమాజ విలువలు పెంపొందిస్తుంది

- ఎన్జీ రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ విశ్రాంత అసోసియేట్ డీన్ విష్ణుశంకరరావు

బాపట్ల, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : సాహిత్యం సమాజ విలువలు పెంపొందిస్తుందని ప్రతి హృదయంలో సాహిత్యం వెల్లి విరియాలని ఆచార్య ఎన్‌జి రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ విశ్రాంత అసోసియేట్ డీన్ విష్ణుశంకరరావు అన్నారు. సాహితిభారతి ఆధ్వర్యంలో మర్రి మాల్యాద్రిరావు రచించిన తొలిపంట కవిత సంపుటి ఆవిష్కరణ సభకు ఆదివారం ఆయన అధ్యక్షత వహించి రచయిత మాల్యాద్రిరావు సాహిత్య సేవలు గురించి వివరించారు. చరిత్ర పరిశోధకులు, ఎన్టీఆర్ అవార్డుగ్రహీత మన్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మిక, కష్టజీవుల శ్రమను రచయిత మాల్యాద్రిరావు తన తొలిపంట కవితా సంపుటిలో వివరించారని అన్నారు. ప్రధాన అతిథిగా విచ్చేసిన విశ్రాంత అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు కట్ట వినయ్‌కుమార్ ఆధునిక సాహిత్యం విలువలకు భాష ఉండాల్సిన గౌరవాన్ని వివరించారు. చీరాలకు చెందిన తటవర్తి కుటుంబానికి చెందిన గొల్లపూడి సీతారాం తొలి పంట పుస్తకాన్ని ఆవిష్కరించారు. సభలో గొల్లపూడి సీతారాంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాహితిభారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు, వర్ధమాన రచయిత, సాహితిభారతి కోశాధికారి ఆదంషఫీ, సభ్యులు వెంకు సనాతన, బొద్దుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కామరాజు కాళీదాసు, ఎన్టీఆర్ కళాశాల పరిషత్ అధ్యక్షుడు పి.సుబ్బారావు, కవితా విశారద దివి శ్రీనివాసమూర్తి, స్వప్నస్వరసంగీత కళాశాల ప్రిన్సిపాల్ కె.కోటిరాజు, వంకాయలపాటి హరిబాబు, విజయసారధి, మస్తాన్‌వలి, వై.నాగేశ్వరరావు. బందాబాబు, కె.భద్రయ్య, నరసరాజు తదితరులు పాల్గొన్నారు.



తొలిపంట కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న గొల్లపూడి సీతారాం, విష్ణుశంకరరావు, రావూరి నరసింహవర్మ, ఆదం షఫి తదితరులు

ఆర్యవైశ్య మండల అధ్యక్షుడిగా మోహనవెంకటేశ్వరరావు

అమృతలూరు, అక్టోబరు 20 (అంధ్రజ్యోతి) : ఆర్యవైశ్య మండల అధ్యక్షుడిగా చీమకుర్తి మోహనవెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం మండల స్థాయిలో ఆర్యవైశ్య సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా ఆర్యవైశ్య నాయకులు పి.నాగేశ్వరరావు, కెవిఎల్ నారాయణస్వామి, శ్రీనివాసరావు సమక్షంలో మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. మండల కమిటీ అధ్యక్షుడిగా చీమకుర్తి మోహన వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా వేమూరి శ్రీనివాసరావు, కోశాధికారిగా తటవర్తి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. త్వరలో పూర్తి స్థాయిలో కార్యవర్గ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కీ లెనిన్‌బాబు

రాజధాని ప్రాంతాన్ని ఫ్రీ జోన్‌గా చేయాలి

- ఏఐవైఎఫ్ రాష్ట్రకార్యదర్శి నక్కీ లెనిన్‌బాబు

బాపట్ల, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): రాజధాని ప్రాంతాన్ని ఫ్రీజోన్‌గా ప్రకటించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కీ. లెనిన్‌బాబు డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆదివారం అఖిలభారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. రాజధాని ప్రాంతంలో భర్తీ చేసే ఉద్యోగాలలో 26 జిల్లాల యువతకు అవకాశం కల్పించాలన్నారు. 32 మంది ప్రాణత్యాగంతో సాధించుకున్న విశాఖ ఉక్కుఫ్యాక్టరీ ప్రైవేటీకరణ చేస్తుంటే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం స్పందించకపోవటం సిగ్గుచేటన్నారు. దేశవ్యాప్తంగా యువత అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సమగ్రయువజన విధానం తీసుకొచ్చి యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించాలన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించి స్వయం ఉపాధి కల్పించాలని, రుణాలు ఇప్పించాలని కోరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నవంబరు 1న అన్ని విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో విశాఖలో సదస్సు నిర్వహించి రాష్ట్రవ్యాప్త ఉద్యమం ప్రారంభిస్తామన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ మెడికల్ కాలేజీకి నిధులు కేటాయించి నిర్మించాలన్నారు.

జిల్లా కార్యవర్గం..

ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్‌గా మేకల బిజిలిబాబు, కో కన్వీనర్‌గా డి.రాజారెడ్డి, తుమ్మల పూర్ణచంద్రశేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లానాయకులు కొండలురెడ్డి, రాకేష్, ఎం.వెంకటేశ్వర్లు, ఫణి, తరుణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెబి.శ్రీధర్, ఏఐటీయూసీ నాయకులు మామిడిబత్తుల అశోక్ పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వాలు పెంచాలి : కృష్ణారెడ్డి

బాపట్ల, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ క్రియాశీలక సభ్యత్వాలు పెంచేవిధంగా జిల్లాలోని ముఖ్యులంతా కృషి చేయాలని జిల్లా ఇన్‌చార్జి పులికృష్ణారెడ్డి తెలిపారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జిల్లా ప్రధాన కార్యదర్శి సుగ్గున గణేష్‌బాబు అధ్యక్షతన సభ్యత్వ నమోదుపై సమావేశం జరిగింది. కార్యక్రమానికి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి మండలంలో మండలాధ్యక్షులు, మండల సభ్యత్వ ప్రముఖులు కలిసి సభ్యత్వం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాంపల్లి జగన్నాధశాస్త్రి, వల్లూరు భావన్నారాయణ, పి.వరప్రసాద్, మణియాదవ్, కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు, గుమ్మడి సాంబశివరావు, కాకర్ల వెంకటేశ్వరరావు, నాదెండ్ల ప్రభాకరరావు, లంకా సాంబశివరావు, అద్దంకి భవానీశంకర్, బి.బాబునాగేంద్ర పాల్గొన్నారు.



విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

కోడే ట్రస్ట్ సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే ఆనందబాబు

చుండూరు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : తాను పుట్టిన గ్రామం, ప్రాంతం అభివృద్ధి కోసం 90 ఏళ్ల వయసులో కూడా కోడే సత్యనారాయణ చౌదరి అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. ఆదివారం పెదగాదెలవర్రులో కోడే వెంకటాద్రి చౌదరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోడే సత్యనారాయణ సత్యజ్ఞాన ప్రసూనాంబ దంపతులు గ్రామంలోని 13 మంది ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థుల కోసం రూ.2.12 లక్షల అందించగా ఆ చెక్కులను ఎమ్మెల్యే ఆనందబాబు విద్యార్థులకు అందించారు. ఆనందబాబు మాట్లాడుతూ గ్రామం మొత్తం సిమెంట్ రోడ్లు, చివరికి శ్మశాన వాటికకు వెళ్లే మార్గం కూడా సిమెంట్ రోడ్డుతో రూపుదిద్దుకుందన్నారు దాని వెనుక కోడే ట్రస్ట్ సేవలు ఎన్నో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ బాపట్ల పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షుడు తమ్మా శివారెడ్డి, కేశంనేని శరత్‌బాబు, కల్లూరి వేణుగోపాల్, కెవిఎస్ బాపయ్య, కె.రాధాకృష్ణమూర్తి, శివన్నారాయణ, టీడీపీ మండల అధ్యక్షులు గుదేటి ఎల్లారెడ్డి, బాలకోటిరెడ్డి, కంఠంనేని రాహుల్, కొల్లి వాసవీ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం సుపరిపాలనపై సెమినార్

బాపట్ల, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : ఎస్ఆర్ శంకరన్ జయంతిని పురస్కరించుకొని ప్రజాస్వామ్యం సుపరిపాలన అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నట్లు పౌరసమాఖ్యనాయకులు డాక్టర్ కె.విజయ్‌కుమార్ తెలిపారు. సెమినార్‌కు సంబంధించిన కరపత్రాలను సమాఖ్య నాయకులతో కలిసి ఆదివారం ఆయన విడుదల చేశారు. ఈనెల 22వ తేది ఉదయం బాపట్ల పట్టణంలోని హోటల్‌గౌతమ్‌లో జరిగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ శంకరన్‌తో కలిసి పని చేసిన, ఆయనతో అనుబంధం ఉన్న, ఆయన అడుగుజాడలలో సమాజానికి సేవలు చేస్తున్న విశ్రాంత ఐఏఎస్ అధికారులు ప్రజాస్వామ్యం విజయవంతం కావటానికి సుపరిపాలన ఏవిధంగా ఉండాలో తెలుపుతూ తమ ఆలోచనలను ఆవిష్కరిస్తారన్నారు. ఈ సెమినార్‌ను కలెక్టర్ జె.వెంకటమురళి ప్రారంభిస్తారన్నారు. కరపత్రాలు ఆవిష్కరించిన వారిలో డాక్టర్ బి.శరత్‌బోస్, కరణం రవీంద్ర, డాక్టర్ పీసీ సాయిబాబు, జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అరాచక శక్తులు ఉండాల్సింది జనంలోకాదు జైళ్ళల్లో : కొల్లా

బాపట్ల, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : జగన్‌ను టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభి తిడితేనే వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహంతో టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి చేశారని వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించటం సిగ్గుచేటు అని సంగం డెయిరీ మాజీ ఛైర్మన్ కొల్లా వీరయ్యచౌదరి అన్నారు. చంద్రబాబును నడిబజారులో కాల్చిపారేయాలని స్వయంగా జగన్ అన్నప్పుడు, వైసీపీ సోషల్ మీడియా ద్వారానే కాక శాసనసభలో సైతం చంద్రబాబు కుటుంబంపై అవమానకరంగా దారుణ పదజాలాన్ని విన్న టీడీపీ శ్రేణులకు ఆగ్రహం రాదా అని కొల్లా ప్రశ్నించారు. ప్రజాస్వామ్య విలువలు తెలియనంతగా కళ్ళుమూసుకొనిపోయి సజ్జల మాట్లాడటం సరికాదన్నారు. ఇలాంటి అరాచక రాజ్యాంగేతర శక్తులు ఉండాల్సింది ప్రజలలో కాదు జైళ్ళలోనేనని కొల్లా పేర్కొన్నారు.

పర్యావరణహితం ప్రతి ఒక్కరి బాధ్యత : నామన

బాపట్ల, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణహితం ప్రతి ఒక్కరి బాధ్యత అని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకటశివన్నారాయణ తెలిపారు. పట్టణంలోని తప్పకాల్వ వెంట ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పార్టీశ్రేణులతో కలిసి శివన్నారాయణ మొక్కలు నాటి నీరు పోశారు. నానాటికి అంతరించి పోతున్న అడవులు వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటున్నదన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి పెంచాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కేఆర్‌కే నాయుడు, గౌతమ్‌నాయుడు, కొక్కిరాల రాజేంద్ర, చల్లా శ్రీనివాసరావు, కె.రమణ, కె.నవిత, ఆర్ఎ ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి : రాజదెబోరా

బాపట్ల, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత డీఎస్సీ శిక్షణ ఇచ్చేందుకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు బాపట్ల జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డీడీ జె.రాజదెబోరా తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ అభ్యర్థులకు ఉచిత భోజన వసతితోపాటు మూడునెలలు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. శిక్షణకు ఈనెల 21వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు అన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా అభ్యర్థుల ఎంపిక జరపబడునన్నారు. శిక్షణకు ఎంపిక చేయటానికి స్క్రీనింగ్ టెస్ట్‌లో పొందిన మార్కులలో 85 శాతం మార్కులు, టెట్‌లో పొందిన మార్కులలో 15 శాతం వెయిటేజి తీసుకోవటం జరుగుతుందన్నారు.

జీవో 117 రద్దుపై హర్షం

వేమూరు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : గత ప్రభుత్వం విద్యా వ్యవస్థలో ప్రవేశ పెట్టిన జీవో 117 రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటన హర్షణీయమని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ అన్నారు. ఆయన ఆదివారం వేమూరు నియోజకవర్గంలో పర్యటించారు. ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ, గత ప్రభుత్వం తీసుకున్న జీవో 117 ద్వారా విద్యావ్యవస్థ సర్వ నాశనమైనందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ కునారిల్లి ప్రైవేట్ విద్యా సంస్థలు పుంజుకున్నాయని చెప్పారు. కూటమి పాలనలో విద్యాశాఖ మంత్రి లోకేశ్ విద్యా వ్యవస్థలో సంపూర్ణమైన మార్పులు తెచ్చేందుకు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ, మేజర్ గ్రామ పంచాయతీల పరిధిలో మోడల్ స్కూల్స్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంపై సంఘం పక్షాన మంత్రి లోకేశ్‌కు అభినందనలు తెలిపారు. 300 మంది విద్యార్థులు దాటిన పాఠశాలల్లో ఇద్దరు ఆయాలు చొప్పున ఉన్నారని వారి సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు.

సూర్యలంక తీరంలో పర్యాటకుల సందడి

బాపట్లరూరల్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల మండలం సూర్యలంక సముద్రతీరంలో ఆదివారం పర్యాటకులతో పులకించింది. తెల్లవారుజాము నుండే సుదీరప్రాంతాలు నుంచి వాహనాలలో సూర్యలంక తీరానికి చేరుకొని కుటుంబ సమేతంగా తీరంలో స్నానాలను ఆచరించారు. అనంతరం తీరం సమీపంలోనే జీడిమామిడితోటల వద్ద వనభోజనాలు చేస్తూ సంతోషంగా గడిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బాపట్లరూరల్ పోలీసులు, మెరైన్‌పోలీసులు గస్తీ నిర్వహించారు.

హద్దు మీరితే కఠిన చర్యలు : రేపల్లె డీఎస్పీ

రేపల్లె, ఆక్టోబరు 20 (అంధ్రజ్యోతి) : రౌడీషీటర్లు హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు హెచ్చరించారు. రేపల్లె పోలీసు స్టేషన్, రూరల్ సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లుకు ఆదివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ప్రవర్తనపై నిఘా ఉంచామని, ఎవరైనా నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. స్థానిక పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాంబశివరావు శత జయంతి వేడుకలు



సాంబశివరావు విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

అమృతలూరు, అక్టోబరు 20 (అంధ్రజ్యోతి) : గ్రామాభివృద్ధికి ముమ్మనేని సాంబశివరావు చేసిన సేవలు ఎనలేనివి అని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు అన్నారు. మండల పరిధిలోని వామనగుంటపాలెంలో మాజీ సర్పంచ్ సాంబశివరావు శత జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన విగ్రహానికి ఆనందబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆనందబాబు మాట్లాడుతూ సాంబశివరావు హయాంలో గ్రామంలో పలు అభి వృద్ధి పనులు చేపట్టారని కొనియాడారు. కార్యక్రమంలో కొడాలి గోపాలకృష్ణయ్య, ముమ్మనేని సునీల్, మాజీ సర్పంచ్ కోగంటి తరుణ్‌కుమార్, జాలాది విజయ చంద్, సాంబశివరావు కుటుంబసభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మోపర్రు పాఠశాలలో గత ఏడాది మండల స్థాయిలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని ఓలేటి హారికకు ఎమ్మెల్యే చేతుల మీదగా పోత్సాహక బహుమతి అందించారు.

ఆవులు గోశాలకు తరలింపు

రేపల్లె, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో యథేచ్చగా తిరుగుతున్న ఆవులను పట్టి గోశాలకు తరలించటం జరుగుతుందని శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎ.రామచంద్రరావు అన్నారు. వారం రోజుల కిందట ఆవుల యజమానులకు ఆవులను తోలుకుని వెళ్ళాలని తెలిపినా వారు స్పందించకపోవటంతో వాటిని తెనాలి, గుంటూరులోని గోశాలకు లారీల ద్వారా తరలిస్తున్నామని తెలిపారు.



సముద్రానికి అనకట్టగా నిలిచిన మడ అడవి

మడ.. రక్షణ కవచం

సునామీ, తుఫాన్లను ఎదుర్కొనే శక్తి

- 2018లో అంతర్జాతీయంగా గుర్తింపు
- జీవ వైవిద్యానికి నిలయం మడ అడవులు
- రేపల్లె తీరంలో అభయారణ్యంగా అభివృద్ధి

తీర ప్రాంతాన్ని సునామీ వంటి ప్రకృతి విపత్తులు నుంచి రక్షించటంతో పాటు తుపాన్ల సమయంలో పెనుగాలుల తీవ్రతను మడ అడవులు తగ్గిస్తాయి. సముద్ర ఆటుపోట్లకు భూమి కోతకు గురికాకుండా కాపాడటంతో పాటు, వన్యప్రాణులకు ఈ మడ అడవులు నెలవుగా ఉంటున్నాయి. ఉవ్వెత్తున్న ఎగసి పడే కడలి కెరటాలను దట్టంగా పెరిగిన మడ అడవులు నిలువరిస్తాయి. తీర ప్రాంతంలోని నేల కోతకు గురి కాకుండా కాపాడతాయి. నేల, నీరు సంగమ స్థలంలో అడవుల్లాగా అభివృద్ధి చెందే మడ చెట్లు రాకాసి సునామీ అలలకు అడ్డుకట్ట వేస్తాయి. దేశంలో అన్ని ప్రాంతాల్లో మడ అడవులు అంతరించిపోతున్న తరుణంలో బాపట్ల జిల్లా పరిధిలోని మడ అడవుల్లో అభయారణ్యంగా అభివృద్ధి చెందాయి.

రేపల్లె, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): జిల్లా పరిధిలోని తీరానికి రక్షణగా మడ అడవులు ఉన్నాయి. బాపట్ల, కృష్ణా, నెల్లూరు, ప్రకాశం, విశాఖ, గోదావరి జిల్లాల్లో మడ అడవులు ఉన్నాయి. కృష్ణా వైల్డ్‌లైఫ్‌లోని బాపట్ల, కృష్ణా జిల్లాలో 25 వేల హెక్టార్లలో 2000సంవత్సరంలో రూ.8 కోట్లతో అటవీ శాఖ ఆధ్వర్యంలో వివిధ జాతుల మొక్కలను నాటారు. అంతర్జాతీయంగా ఎక్కడా పెరగని విధంగా కృష్ణా వైల్డ్ లైఫ్‌లో 19,481 హెక్టార్లలో ఏడు కోట్ల మొక్కలు పెరిగాయి. కృష్ణా వైల్డ్ లైఫ్‌లో ఆరు రిజర్వ్ ఫారెస్టులుగా ఉన్నాయి. బాపట్ల జిల్లా రేపల్లె మండలం లంకెవానిదిబ్బ, మోళ్ళగుంట, లక్ష్మీపురం, నక్షత్రనగర్, కొత్తపాలెం, అడవులదీవి, నిజాంపట్నం, కృష్ణా జిల్లాలోని హంసలదీవి, ఏలిచెట్లదిబ్బ, గుల్లల మోద, నాగాయలంక, సొర్లగొంది, నాచుగుంట ప్రాంతాల్లో మడ మొక్కలు పెరిగాయి. ఇవి పది నుంచి 15 మీటర్ల ఎత్తున పెరిగి దట్టంగా అడవిగా ఏర్పడ్డాయి. లైలా, ఓగ్ని, ఫైలిన్, లెనిన్, నీలం తుఫాన్లకు ఈ మడ అడవులు కారణంగా ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఎలాంటి నష్టం సంభవించకుండా అడ్డుగోడగా నిలిచాయి. 2012లో సంభవించిన నీలం తుఫాన్ రేపల్లె మండలం లంకెవానిదిబ్బ సమీపంలోని మడ అడవుల మధ్య చిక్కుకుని బలహీన పడి తీరం దాటిన సంగతి విధితమే. మడ అడవుల కారణంగా వివిధ జీవ వైవిద్య జంతువులకు నిలయంగా ఉంది. భూగర్భ జలాలు కాలుష్యం కాకుండా కాపాడుతుంది. సముద్రం నుంచి వచ్చే ఉప్పు, గాలి, నీటిని అడ్డుకుని మంచినీటిగా మారుస్తుంది. భూమికి సముద్రానికి అనుసంధానంగా ఉంది. సునామీ, తుఫాన్లకు అడ్డుకట్టగా ఉండి నేలను కోతకు గురికాకుండా చేస్తుంది. కార్బన్ కాలుష్యాన్ని మామూలు అడవుల కంటే ఐదు రెట్లు అధికంగా తగ్గించేందుకు దోహదపడుతుంది. మత్స్యసంపద అభివృద్ధికి నిలయంగా ఉంటుంది. అయితే 1972లో మడ అడవులను అప్పటి అధికారులు చెట్ల కొట్టివేతకు వేలం నిర్వహించటంతో మడ అడవులు నరికివేతకు గురయ్యాయి. దీంతో 1977 నవంబరు 19న సంభవించిన తుఫాన్ ప్రభావానికి కృష్ణా జిల్లా దివిసీమ ఉప్పెనలో కొట్టుకుపోయి వేలాది మంది మృత్యువాత పడ్డారు. గుంటూరు జిల్లా లంకెవానిదిబ్బ సమీపంలో మడ అడవులు ఉండటంతో అంత ప్రమాదం సంభవించలేదని అప్పటి రికార్డులు తెలుపుతున్నాయి.

అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు..

అంతర్జాతీయంగా మడ అడవులు అంతరించిపోతు న్నాయి. అయితే మన తీరప్రాంతంలో 25 వేల హెక్టార్ల భూమి ఉండగా 19,481 ఎకరాల్లో దట్టంగా మడ అడవులు పెరిగాయి. దీంతో రేపల్లె తీర ప్రాంతంలోని మడ అడవులకు అంతర్జాతీయ గుర్తింపు వచ్చింది. దీంతో హైదరాబాద్‌కు చెందిన ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీకి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రప్రసాద్, విజయవాడ మేరీ స్టెల్లా కళాశాల బోటనీ డిపార్టుమెంట్‌కు చెం దిన డాక్టర్ ఆశాకుమారి, డాక్టర్ కరుణ మడ అడ వులను 2018లో పరిశీలించారు. మడ అడవుల్లో ఆసియాలోనే ఎక్కువ రకాలు, జాతులు విస్తరిం చి ఉన్నాయి. మన రాష్ట్రంలోని అడవుల్లో మడ అడవులు తొమ్మిది శాతం ఆక్రమించాయి. ఉమ్మడి తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూ రు జిల్లాల్లో మాత్రమే ఇవి విస్తరించాయి. మడ అడవుల్లో 24 కుటుంబాలు, 75 జాతులు ఉన్నాయి. వీటిలో అధికసంఖ్యలో వృక్షాలు రైజోఫోరేసి కుటుంబానికి చెందినవి.





కరకట్టకు బలంగా వుండేందుకు వేళ్లతో కమ్మేసిన మడ మొక్కలు

సముద్రంలో 20 మీటర్ల ఎత్తు ఎదిగిన మడ అడవి

అసమానతలు

రూపుమాపడమే లక్ష్యం

ఎమార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ



చేబ్రోలులో ర్యాలీ పాల్గొన్న మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్యే నరేంద్రకుమార్

చేబ్రోలు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): సామాజిక అసమానతలు లేక పోవటమే మహనీయుల లక్ష్యమని ఎమార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ తెలిపారు. ఆదివారం చేబ్రోలు పాతరెడ్డిపాలెంలో జరిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అంబేద్కర్, బాబుజగ్జీవన్‌రామ్‌లు సా మాజిక అసమానతలు రూపుమాపటమే లక్ష్యంగా పనిచేశారని కొనియా డారు. అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడిననాడే నిజమైన నివాళి అన్నారు. జగ్జీవన్ రామ్ ఒక కులానికే పరిమితమైన మహనీయుడు కా దని, స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన పోషించిన పాత్ర ఎనలేనిదన్నా రు. ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కు కూటమి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. మహనీయులు చూపిన బాటలో పయనించి వారి ఆశయ సాధనకు పాటుపడదామని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, స్థానిక యువత పె ద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పానకాల స్వామి దివ్యక్షేత్రంలో..


నూతన విధానం

- సగానికి తగ్గిన పానకం ధరలు
- బిందె పానకం రూ.30కే
- క్రయ విక్రయాల హక్కులు అక్షయ్‌పాత్ర ఫౌండేషన్‌కు అప్పగింత

మంగళగిరి సిటీ, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): మంగళాద్రి శ్రీలక్ష్మీనృసింహ స్వామి వారి దివ్యక్షేత్రంలో పానకం నూతన ధరలు భక్తులకు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం బిందె పానకం రూ.60లకు విక్రయిస్తుండగా.. నూతన విధానంలో సగం ధరకు అంటే కేవలం రూ.30లకే భక్తులకు అందించనున్నారు. ఇప్పటివరకు కాంట్రాక్టు సంస్థకు పానకం తయారీ, విక్రయ హక్కులను ఇచ్చారు. ఇకపై ఈ హక్కులను అక్షయపాత్ర ఫౌండేషన్‌కు అప్పగిస్తూ దేవదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సృష్టిలో భక్తులు నివేదించే ప్రసాదాన్ని స్వయంగా ఆరగించే దేవుడు ఒక్క మంగళాద్రి నృసింహుడు మాత్రమే. పానకాల స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన పానకాన్ని భక్తులు నైవేద్యంగా సమర్పిస్తారు. స్వామివారు సగం పానకాన్ని స్వీకరించి మిగతా సగం భక్తులకు ప్రసాదంగా అందిస్తారు. క్షేత్ర ఆచా రాన్ని బట్టి పానకాన్ని ఎగువ సన్నిధిలో తయారు చేసి భక్తులకు బిందెల లెక్కన విక్రయిస్తారు. ఈ విక్రయ హక్కులకు ఏటా టెండరు కం బహిరంగ వేలం నిర్వహిస్తారు. మంగ ళాద్రి క్షేత్రం వార్షిక ఆదాయంలో పానకం వేలం హక్కుల ద్వారా వచ్చే ఆదాయమే సుమారు 20 నుంచి 25 శాతం వరకు ఉంటుంది. గతేడాది పానకం వేలం హక్కుల ద్వారా రూ.కోటి 11 లక్షల ఆదాయం లభించింది. అయితే, పానకం ధరలతోపాటు నాణ్యతపై ఇటీవల కాలం లో అనేక విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో పానకం తయారీ, విక్రయాల్లో పారదర్శక విధానం తీసుకువచ్చేందుకు మంత్రి నారా లోకేశ్ దేవదాయ శాఖకు పలు సూచనలు చేశారు. దేవదాయశాఖ ఆదేశా లతో ఇప్పటికే దేశ వ్యాపితంగా ఎటువంటి లాభా పేక్ష లేకుండా విద్యార్థులకు మధ్యాహ్న భోజన సేవ లు అందిస్తున్న అక్షయపాత్ర ఫౌండేషన్‌కు పానకం తయారీ, సరఫరా చేసే బాధ్యత లను అప్పగించారు. బిందె పానకం



శ్రీపానకాల నృసింహస్వామి



మంగళాద్రి క్షేత్రం ఎగువ సన్నిధి

కేవలం రూ.30లకే భక్తులకు అందించాలని నిర్ణయించారు. గత ఏడాది హక్కులను దక్కించు కున్న కాంట్రాక్టు సంస్థ గడువు ఆదివారం ముగియడంతో సోమవారం నుంచి నూతన విధానం అమల్లోకి రానుందని దేవదాయ శాఖ సహాయ కమిష నరు, ఆలయ ఈవో అన్నపురెడ్డి రామ కోటిరెడ్డి తెలిపారు.

ఈ నూతన విధానంలో అక్షయ పాత్ర సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన యంత్ర పరికరాలతో బెల్లం, మిరియాలు, పానకం తయారీకి అవసరమైన ఇతర ద్రవ్యాలను జోడించి నిత్యం పానకం తయారు చేయనున్నారు. ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు భక్తులు పానకాల స్వామికి పానకం సమర్పించేందుకు అవకాశం కల్పిస్తారు. పానకం ధరలను సగానికి తగ్గించడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ పాత షెడ్యూల్‌లోనే

- అస్పష్టతకు తెర దించిన సీపీఆర్‌వో

గుంటూరు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): వారంలో రెండు రోజుల పాటు గుంటూరు మీదగా నాగర్‌సోల్‌కు వెళుతున్న నరసపూర్ - నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ షెడ్యూల్ మార్పుపై నెలకొన్న గందరగోళానికి తెరపడింది. ఈ రైలు ప్రస్తుతం శుక్ర, ఆదివారంలలో ఉదయం 11.15 గంటలకు నరసపూర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 3 గంటలకు గుంటూరుకు వస్తుండగా గత శుక్రవారం నుంచి ఉదయం 9.50కి బయలుదేరి మధ్యాహ్నం 1.30కి గుంటూరు, 2.15కి సత్తెనపల్లి, 2.44కి పిడుగురాళ్ల, 3 గంటలకు నడికుడి, రాత్రి 7.50కి సికింద్రాబాద్, మరునటి రోజు ఉదయం 7.30కి నాగర్‌సోల్‌కి చేరుకొంటుందని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఏ శ్రీధర్ రెండు రోజుల క్రితం ప్రకటన విడుదల చేశారు. అయితే రైలు మాత్రం పాత సమయపట్టికలోనే ప్రయాణిస్తున్నది. అటు పీఆర్ఎస్, ఇటు ఎన్‌టీఈఎస్‌లోనూ షెడ్యూల్‌ని మార్చలేదు. ప్రయాణికులకు ఫోన్లు చేసి మారిన షెడ్యూల్‌లో రైలు ప్రయాణిస్తుందని కూడా సమాచారం ఇచ్చారు. దాంతో రెండు గంటల ముందుగానే ప్రయాణికులు ఆయా స్టేషన్లకు చేరుకొని ఎదురు చూడగా పాత సమయపట్టకలోనే రావడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై ఆదివారం రైల్వే శాఖకు ఫిర్యాదులు అందడంతో పాత షెడ్యూల్‌లోనే రైలు ప్రయాణిస్తుందని సీపీఆర్‌వో నుంచి తాజా ప్రకటన జారీ అయింది.

పల్నాడు, సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌లకు తాత్కాలికంగా ఏసీ త్రీటైర్ బోగీ ఏర్పాటు

ఏసీ ఛైర్‌కార్ బోగీ మెయిన్‌టెనెన్స్‌కు వెళ్లిన కారణంగా పల్నాడు, సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌లకు కొన్ని రోజుల పాటు ఏసీ త్రీటైర్ బోగీని జత చేసి నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఏ శ్రీధర్ తెలిపారు. పల్నాడు ఎక్స్‌ప్రెస్‌కి ఈ నెల 20, 21, 23, 24, 26, 27 తేదీల్లో, గుంటూరు - విశాఖపట్టణం సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌కి ఈ నెల 21, 22, 24, 25, 27, 28, విశాఖపట్టణం - గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌కి ఈ నెల 22, 23, 25, 26, 28, 29 తేదీల్లో ఏసీ ఛైర్‌కార్‌కి బదులుగా ఏసీ త్రీటైర్ బోగీతో నడుపుతామన్నారు.

ఉత్సాహంగా ఏపీఎస్పీఎఫ్ స్పోర్ట్స్ మీట్

- వర్సిటీలో అట్టహాసంగా 33వ ఆవిర్భావ దినోత్సవ పోటీలు
- సిబ్బందిలో స్నేహపూర్వక సంబంధాల బలోపేతమే లక్ష్యం : ఐజీ వెంకటరామిరెడ్డి



జెండా ఊపి క్రీడలను ప్రారంభిస్తున్న ఐజీ వెంకటరామిరెడ్డి

పెదకాకాని(ఏఎన్‌యూ) అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వేదికగా ఆదివారం ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఏపీఎస్పీఎఫ్) స్పోర్ట్స్ మీట్-2024 ప్రారంభమైంది. 33వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడలు 23వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు కొనసాగనున్నాయి. వివిధ జిల్లాల నుంచి వచ్చిన సిబ్బంది ఉత్సాహంగా ఆయా పోటీల్లో పాల్గొంటున్నారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ విభాగాల్లో 202 మంది సిబ్బంది పోటీపడనున్నారు. ఐజీ వెంకటరామిరెడ్డి పోటీలను ప్రారంభించి క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఐజీ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ సిబ్బందిలో స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేసేందుకు స్పోర్ట్స్‌మీట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో క్రీడలు ఎంతగానో సహాయపడతా యన్నారు. పోటీలు విజయాన్ని మాత్రమే కాకుండా, సమష్టిగా పనిచే యడం, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి వంటి విలువలను పెంచుతాయన్నారు. ఏపీఎస్పీఎఫ్ అధినేత డాక్టర్ త్రివిక్రమవర్మ మాట్లాడుతూ సిబ్బందిలో శారీరక, మానసిక దృఢత్వం, క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో విజయవాడ జోన్ కమాండెంట్ ఎం.శంకర్రావు, అసిస్టెంట్ కమాండెంట్లు కె.కృష్ణమూర్తి, బి.శ్రీనివాసరావు, పి.వి.ఎస్.ఎస్. మల్లికార్జునరావు, టి.కృష్ణమాచారి, కె.శ్రీనివాసులు, టి.కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విజేతల వివరాలు: 100 మీటర్ల పరుగు పందెంలో ఎమ్మెస్ చక్రవర్తి(పీసీ 3452), ఆర్.రంజిత్ కుమార్(పీసీ 5716), ఏ.మహేష్(పీసీ 5872), 400 మీటర్ల పరుగు పందెంలో పి.పెంటయ్య (పీసీ 3978), ఎం.నారాయణరావు(పీసీ 5698), ఏ.మహేష్ (పీసీ 5872) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు.

బ్యాడ్మింటన్ విజేత బాపట్ల కాలేజి

- వర్సిటీలో ముగిసిన అంతర్ కళాశాల పోటీలు

పెదకాకాని, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యా లయంలో జరుగుతున్న అంతర్ కళాశాలల పురుషుల బ్యాడ్మింటన్ పోటీ లు ఆదివారంతో ముగిశాయి. ఈ పోటీల్లో మొత్తం ఏడు జట్లు పాల్గొనగా విన్నర్‌గా బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, రన్నర్‌గా ఆర్‌వీఆర్‌జేసీ కళాశాల నిలిచాయి. తృతీయ బహుమతిని బాపట్ల ఇంజనీరింగ్ కళా శాల సాధించింది. విజేతలకు ప్రిన్సిపాల్ అండ్ ఛైర్మన్ ప్రొఫెసర్ వీరయ్య, ప్రొఫెసర్ టీపీఎస్ పాల్‌కుమార్, ఆర్గనైజేషన్ సెక్రటరి ప్రసన్నకుమార్ బహుమతులు అందజేశారు.



బాపట్ల కళాశాల విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న ఛైర్మన్ ఆచార్య కే వీరయ్య, ఆచార్య పీపీఎస్ పాల్‌కుమార్

కుమార్తెను వేధించి ఆస్పత్రిలో వదిలేశారు

- రౌడీషీటరే కారణమంటూ తండ్రి ఫిర్యాదు
- ఆమే ఆసుపత్రికి తీసుకెళ్లమందని యువకుడి తరపు బంధువుల వాదన
- అపస్మారక స్థితిలో తెనాలి యువతి



చికిత్స పొందుతున్న యువతి సహన

తెనాలి రూరల్, అక్టోబరు 20, (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న ఓ యువతి విధులకు వెళ్లిన కొద్దిసేపటికే అపస్మారక స్థితిలో ఆసుపత్రిలో ప్రత్యక్షం కావడం సంచలనం కలిగించింది. అయితే ఈ మిస్టరీపై భిన్నకోణాలు వినిపిస్తుంటే, ప్రస్తుతం ఆమె పరిస్థితి మాత్రం దయనీయంగా ఉంది. వైద్యులు బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించటంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు. తెనాలికి చెందిన ఎం.సహన(25) అనే యువతి ప్రకాశం రోడ్డులోని ఓ ప్రైవేటు నర్సింగ్ హోమ్‌లో నర్సుగా పని చేస్తుంది. అయితే శనివారం డ్యూటీకి వెళ్లిన ఆమె ప్రభుత్వ ఆసుపత్రిలో అపస్మారకస్థితిలో ఉందని సమాచారం రావటంతో తల్లిదండ్రులు కుమార్తె దగ్గరకు వెళ్లి, పరిస్థితి చూసి చలించిపోయారు. తమ కుమార్తెను కొల్లిపర మండలం వల్లభాపురానికి చెందిన నవీన్ అనే రౌడీషీటర్ నాలుగేళ్లుగా ప్రేమించాలని వేధిస్తున్నాడని, శనివారం అతను మా కుమార్తెను బలవంతంగా కారులో తీసుకెళ్లి, కొట్టి ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లటంతో ఆసుపత్రిలో పడేసి వెళ్లిపోయాడంటూ తండ్రి ప్రసాదరావు టుటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని సీఐ బాషా చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, నవీన్ కోసం గాలిస్తున్నామని, విచారణ తర్వాత వాస్తవాలు వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు. అయితే నవీన్ తరపువారు మాత్రం దీనికి భిన్నంగా చెబుతున్నారు. నవీన్, సహన ఇద్దరూ కొన్నేళ్లుగా ప్రేమించుకుటున్నారని, ఆ విషయం ఆమె తల్లిదండ్రులకు కూడా తెలుసని, తరచూ వారు కలుస్తూనే ఉంటారని, శనివారం కూడా పుట్టినరోజు కావటంతో నవీన్‌తో ఆమె ఇష్టపూర్వకంగానే వెళ్లిందని చెబుతున్నారు. ఇద్దరూ కారులో వెళ్తున్న సమయంలో తలనొప్పి రావటం, వాంతులు కావటంతో తనను వెంటనే ఆసుపత్రిలో చేర్పించాలని, తన తల్లిదండ్రులకు సమాచారం అందించాలని ఆమే చెప్పిందనే విషయాన్ని నవీన్ చెప్పాడని బంధువులు చెబుతున్నారు. శనివారం ప్రైవేటు వైద్యశాలకు వెళ్తే పరిస్థితి సీరియస్‌గా ఉందని, బ్రెయిన్ సమస్య ఉందని, పెద్దాసుపత్రికి తీసుకెళ్లాలని సూచించటంతో మంగళగిరి, గుంటూరు ఆసుపత్రులకు తీసుకెళ్లారని, అక్కడ డాక్టర్లు బ్రెయిన్ డెడ్ అని నిర్ధారించారని, దీంతో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువచ్చి, అక్కడి నుంచి తిరిగి గుంటూరులోని ప్రభుత్వ సమగ్ర వైద్యశాలకు తరలించారని, ఆసు పత్రులకు తీసుకెళ్లే సమయంలో ఆమెతోపాటు తల్లికూడా ఉందంటూ వారు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ప్రభుత్వ వైద్యశాలలో అపస్మారక స్థితిలో ప్రాణాలకోసం పోరాడుతోంది.



తల్లిదండ్రులు ఆరోపిస్తున్న యువకుడు నవీన్

రాజకీయం చేసేందుకు వైసీపీ యత్నం

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సహన పరిస్థితిని చూసేందుకు వెళ్లిన వైసీపీ నాయకులు మేరుగ నాగార్జున, అన్నాబత్తుని శివకుమార్ ఆమె తల్లిదండ్రులను పరామర్శించారు. అయితే దీనిపై రాజకీయ ఆరోపణలు చేయటం విమర్శలకు తావిస్తోంది. కూటమి ప్రభుత్వంలో ఆడపిల్లల భద్రత గాలిలో దీపంలా ఉందనీ, దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలంటూ విమర్శలకు దిగారు. రౌడీషీటర్లు రెచ్చిపోతున్నారని, రక్షణ లేకుండా పోయిందని ఆరోపణలకు దిగారు. ఇటు టీడీపీ కూడా ఎదురు దాడికి దిగింది. ఒక యువతి చావుబతుకుల మధ్య ఆసుపత్రిలో ప్రాణాల కోసం పోరాడుతుంటే, ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి, వారికి అండగా నిలవాల్సింది పోయి, రాజకీయం చేయటం నీచమంటూ నాయకులు మండిపడ్డారు. సహన కుటుంబానికి అండగా ఉంటామని, వారికి న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు.

మడ.. రక్షణ కవచం



సముద్రానికి ఆనకట్టగా నిలిచిన మడ అడవి

సునామీ, తుఫాన్లను ఎదుర్కొనే శక్తి

- 2018లో అంతర్జాతీయంగా గుర్తింపు
- జీవ వైవిద్యానికి నిలయం మడ అడవులు
- రేపల్లె తీరంలో అభయారణ్యంగా అభివృద్ధి

తీర ప్రాంతాన్ని సునామీ వంటి ప్రకృతి విపత్తులు నుంచి రక్షించటంతో పాటు తుపాన్ల సమయంలో పెనుగాలుల తీవ్రతను మడ అడవులు తగ్గిస్తాయి. సముద్ర ఆటుపోట్లకు భూమి కోతకు గురికాకుండా కాపాడటంతో పాటు, వన్యప్రాణులకు ఈ మడ అడవులు నెలవుగా ఉంటున్నాయి. ఉవ్వెత్తున్న ఎగసి పడే కడలి కెరటాలను దట్టంగా పెరిగిన మడ అడవులు నిలువరిస్తాయి. తీర ప్రాంతంలోని నేల కోతకు గురి కాకుండా కాపాడతాయి. నేల, నీరు సంగమ స్థలంలో అడవుల్లాగా అభివృద్ధి చెందే మడ చెట్లు రాకాసి సునామీ అలలకు అడ్డుకట్ట వేస్తాయి. దేశంలో అన్ని ప్రాంతాల్లో మడ అడవులు అంతరించిపోతున్న తరుణంలో బాపట్ల జిల్లాలో పరిధిలోని మడ అడవుల్లో అభయారణ్యంగా అభివృద్ధి చెందాయి.

రేపల్లె, అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి): తీరంలో జీవావరణానికి రక్షణగా మడ అడవులు ఉన్నాయి. బాపట్ల, కృష్ణా, నెల్లూరు, ప్రకాశం, విశాఖ, గోదావరి జిల్లాల్లో మడ అడవులు ఉన్నాయి. కృష్ణా వైల్డ్‌లైఫ్‌లోని బాపట్ల, కృష్ణా జిల్లాలో 25 వేల హెక్టార్లలో 2000లో రూ.8 కోట్లతో అటవీ శాఖ ఆధ్వర్యంలో వివిధ జాతుల మొక్కలను నాటారు. అంతర్జాతీయంగా ఎక్కడా పెరగని విధంగా కృష్ణా వైల్డ్ లైఫ్‌లో 19,481 హెక్టార్లలో ఏడు కోట్ల మొక్కలు పెరిగాయి. కృష్ణా వైల్డ్ లైఫ్‌లో ఆరు రిజర్వ్ ఫారెస్ట్‌లుగా ఉన్నాయి. బాపట్ల జిల్లా రేపల్లె మండలం లంకెవానిదిబ్బ, మోళ్ళగుంట, లక్ష్మీపురం, నక్షత్రనగర్, కొత్తపాలెం, అడవులదీవి, నిజాంపట్నం, కృష్ణా జిల్లాలోని హంసలదీవి, ఏలిచెట్లదిబ్బ, గుల్లల మోద, నాగాయలంక, సొర్లగొంది, నాచుగుంట ప్రాంతాల్లో మడ మొక్కలు పెరిగాయి. ఇవి పది నుంచి 15 మీటర్ల ఎత్తున పెరిగి దట్టంగా అడవిగా ఏర్పడ్డాయి. లైలా, ఓగ్ని, ఫైలిన్, లెనిన్, నీలం తుఫాన్లకు ఈ మడ అడవులు కారణంగా ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలో ఎలాంటి నష్టం సంభవించకుండా అడ్డుగోడగా నిలిచాయి. 2012లో సంభవించిన నీలం తుఫాన్ రేపల్లె మండలం లంకెవానిదిబ్బ సమీపంలోని మడ అడవుల మధ్య చిక్కుకుని బలహీన పడి తీరం దాటిన సంగతి విధితమే. మడ అడవుల కారణంగా వివిధ జీవ వైవిద్య జంతువులకు నిలయంగా ఉంది. భూగర్భ జలాలు కాలుష్యం కాకుండా కాపాడుతుంది. సముద్రం నుంచి వచ్చే ఉప్పు, గాలి, నీటిని అడ్డుకుని మంచినీటిగా మారుస్తుంది. భూమికి సముద్రానికి అనుసంధానంగా ఉంది. సునామీ, తుఫాన్లకు అడ్డుకట్టగా ఉండి నేలను కోతకు గురికాకుండా చేస్తుంది. కార్బన్ కాలుష్యాన్ని మామూలు అడవుల కంటే ఐదు రెట్లు అధికంగా తగ్గించేందుకు దోహదపడుతుంది. మత్స్యసంపద అభివృద్ధికి నిలయంగా ఉంటుంది. అయితే 1972లో మడ అడవులను అప్పటి అధికారులు చెట్ల కొట్టివేతకు వేలం నిర్వహించటంతో మడ అడవులు నరికివేతకు గురయ్యాయి. దీంతో 1977 నవంబరు 19న సంభవించిన తుఫాన్ ప్రభావానికి కృష్ణా జిల్లా దివిసీమ ఉప్పెనలో కొట్టుకుపోయి వేలాది మంది మృత్యువాత పడ్డారు. గుంటూరు జిల్లా లంకెవానిదిబ్బ సమీపంలో మడ అడవులు ఉండటంతో అంత ప్రమాదం సంభవించలేదని అప్పటి రికార్డులు తెలుపుతున్నాయి.

అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు..

అంతర్జాతీయంగా మడ అడవులు అంతరించిపోతు న్నాయి. అయితే మన తీరప్రాంతంలో 25 వేల హెక్టార్ల భూమి ఉండగా 19,481 ఎకరాల్లో దట్టంగా మడ అడవులు పెరిగాయి. దీంతో రేపల్లె తీర ప్రాంతంలోని మడ అడవులకు అంతర్జాతీయ గుర్తింపు వచ్చింది. దీంతో హైదరాబాద్‌కు చెందిన ఇంటర్నేషనల్ ఇనిస్టిటిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీకి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రప్రసాద్, విజయవాడ మేరీ స్టెల్లా కళాశాల బోటనీ డిపార్టుమెంట్‌కు చెందిన డాక్టర్ ఆశాకుమారి, డాక్టర్ కరుణ మడ అడవులను 2018లో పరిశీలించారు. మడ అడవుల్లో ఆసియాలోనే ఎక్కువ రకాలు, జాతులు విస్తరించి ఉన్నాయి. మన రాష్ట్రంలోని అడవుల్లో మడ అడవులు తొమ్మిది శాతం ఆక్రమించాయి. ఉమ్మడి తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మాత్రమే ఇవి విస్తరించాయి. మడ అడవుల్లో 24 కుటుంబాలు, 75 జాతులు ఉన్నాయి. వీటిలో అధికసంఖ్యలో వృక్షాలు రైజోఫోరేసి కుటుంబానికి చెందినవి.





కరకట్టకు బలంగా వుండేందుకు వేళ్ళతో కమ్మేసిన మడ మొక్కలు

సముద్రంలో 20 మీటర్ల ఎత్తు ఎదిగిన మడ అడవి



బేస్తవారిపేట మండలంలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న గిద్దలూరు ఎమ్మెల్యే ఎం.అశోక్‌రెడ్డి

మురిసిన పల్లె ముగిసిన పండుగ

- వారం రోజులు ఉత్సాహంగా కార్యక్రమం
- గ్రామాల్లో అభివృద్ధి పనులకు భారీగా శంకుస్థాపనలు
- మంత్రి స్వామితోసహా కీలక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం
- జోరువానల్లో సైతం పాల్గొన్న ప్రజానీకం

ఒంగోలు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం జిల్లాలో వారంరోజులపాటు ఉత్సాహంగా సాగింది. ఆదివారంతో ముగిసింది. ఈవారం రోజులపాటు తెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నా కొనసాగించారు. జిల్లాకు చెందిన మంత్రి డాక్టర్ స్వామితో సహా అధికార టీడీపీ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనేతలు తమ తమ ప్రాంతాల్లో పాల్గొన్నారు. గ్రామాల్లోని టీడీపీ శ్రేణులు, అధికారులు, సిబ్బంది మరింత ఉత్సాహంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఉపాధి పథకం మెటీరియల్ నిధుల అనుసంధానంతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలైన సిమెంట్ రోడ్లు, డ్రెయిన్‌లు, నీటి సంరక్షణ, ఇతరత్రా 30వేల పనులను సుమారు నాలుగున్నర వేల కోట్లతో ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టింది. ఇందుకోసం ఈనెల 14నుంచి 20 వరకు ఊరూరా శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించి సంక్రాంతి నాటికి వాటిని పూర్తిచేయాలని నిర్దేశించింది. తదనుగుణంగా జిల్లాలో సుమారు రూ.126.19 కోట్లతో 1,168 పనులను కలెక్టర్ మంజూరు చేయగా వాటికి శంకుస్థాపనలు, భూమి పూజ చేశారు. ఈనెల 14నుంచి 20 వరకు జిల్లాలో సాగిన ఈ కార్యక్రమాన్ని మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి తొలిరోజున కొండపి మండలం పెట్లూరులో లాంఛనంగా ప్రారంభించారు. ఇతర నియోజకవర్గాల్లో టీడీపీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు ప్రారంభించారు.

రోజుకు రెండు,మూడు గ్రామాల్లో కార్యక్రమాలు

జిల్లాలో ఈవారం రోజులపాటు తెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నా రోజుకు రెండు, మూడు గ్రామాల్లో ముఖ్యనేతలు స్వయంగా శంకుస్థాపనలు, భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈనెల 18న టీడీపీ రాష్ట్రస్థాయి వర్క్ షాపును అధినేత, సీఎం చంద్రబాబు నిర్వహించగా దానికి ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు హాజరయ్యారు. ఆ ఒక్క రోజు మినహా ఇతర ఆరు రోజులు ఆయా ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు ఒకట్రెండ్రోజులు ఒకరిద్దరు మినహా మిగతా వారు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలలకే గ్రామాల్లో అభివృద్ధి పనులకు స్వీకారం చుట్టడంతో ఆయా గ్రామాల్లో టీడీపీ శ్రేణులు మరింత ఉత్సాహంగా పాల్గొన్నాయి. అలా వారంపాటు సాగిన ఈ కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. చివరి రోజున కూడా వివిధ ప్రాంతాల్లో కీలక నేతలు పాల్గొన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ నాగులుప్పలపాడు మండలంలోని నాగులప్పలపాడు, అమ్మనబ్రోలు, చవటపాలెం తదితర గ్రామాల్లో పాల్గొనగా స్థానికులు ఘన స్వాగతం పలికారు. బేస్తవారపేట మండలంలోని పలు గ్రామాల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ఎం.అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. త్రిపురాంతకం, పుల్లలచెరువు మండలాల్లోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు హాజరయ్యారు.

నేటి నుంచి వేటపాలెంలో అంతర్ కళాశాలల ఆటల పోటీలు

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రకేసరి యూనివర్సిటీ పరిధిలో గుర్తింపు పొందిన 224 కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు బాపట్ల జిల్లా వేటపాలెంలో సోమవారం నుంచి అంతర్ కళాశాలల ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్.ఐ దేవీ వర్రప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు బ్యాడ్మింటన్, షటిల్ సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో పోటీలు వేటపాలెంలోని బీబీహెచ్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహిస్తారు. ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వ్యవహరిస్తారు. ఈ పోటీల్లో చెన్నై ఎస్ఆర్‌కే యూనివర్శిటీలో జరిగే అంతర్ యూనివర్శిటీ టోర్నమెంట్‌లో పాల్గొనే జట్టును ఎంపిక చేస్తారు. పోటీలను యూనివర్శిటీ వైస్‌చాన్స్‌లర్ డీవీఆర్.మూర్తి ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు.

అపార నష్టం

- తెరపిచ్చిన వర్షం
- ఉరకెత్తుతున్న పంటలు
- వాయుగుండం అనంతర పరిస్థితితో రైతుల్లో ఆందోళన
- మళ్లీ వర్ష సూచనతో వణుకు

జిల్లాలో పది రోజులుగా కురుస్తున్న వర్షాలు తెరపి ఇచ్చాయి. అక్కడక్కడా ఒకట్రెండు ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల ఆదివారం ఎండ కాచింది. దీంతో పంట నష్టాలు వెలుగు చూస్తున్నాయి. అధికారులు అంచనా వేసిన దాని కన్నా నష్టాలు అధికంగా ఉండే పరిస్థితి కనిపిస్తోంది. మళ్లీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ సూచనతో రైతులు వణికిపోతున్నారు. మరోవైపు వర్షాలకు అత్యధిక ప్రాంతాల్లో రోడ్లు ఛిద్రమయ్యాయి. గోతుల్లో నీరు నిలిచి రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. అన్ని ప్రాంతాల్లోనూ పారిశుధ్యం అధ్వానంగా మారింది.



పొదిలి మండలం సలకనూతలలో ఉరకెత్తిన పొగాకు

ఒంగోలు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : వర్షం తెరిపి ఇచ్చి ఎండ రావడంతో పంట నష్టాలు వెలుగు చూస్తున్నాయి. ప్రధానంగా సజ్జ, మినుము, కంది, పత్తి, మిర్చి, వరి, మొక్కజొన్న తదితర పంటలు ఈ వర్షాలకు వివిధ ప్రాంతాల్లో దెబ్బతిన్నాయి. 21 మండలాల్లోని 94 గ్రామాల్లో 3,427 మంది రైతులకు చెందిన సుమారు 4,150 హెక్టార్లలో పంటలకు నష్టం వాటిల్లినట్లు శనివారం నాటికి అధికారులు అంచనా వేశారు. అయితే ప్రస్తుతం ఎండ కాస్తుండటంతో నష్టాలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. పది రోజులుగా నీళ్లలో ఉన్న పంటలు ప్రస్తుతం ఉరకెత్తిపోతున్నాయి. పశ్చిమప్రాంతంలో పొగాకు, మిర్చి, పత్తి, కంది పంటలు దెబ్బతింటున్నాయి. ఆయా ప్రాంతాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం దాదాపు పది వేల హెక్టార్లకుపైగా పంటలు దెబ్బతిన్నట్లు తెలుస్తోంది.

ఈనెలలో ఇప్పటికే 200 మి.మీ వర్షపాతం

జిల్లాలో వార్షిక వర్షపాతం 755.5 మి.మీ కాగా ఒక్క అక్టోబరులోనే 205.50 మి.మీ కురుస్తుంది. అందులో అక్టోబరు 20వరకు సుమారు 150 మి.మీ కురవాల్సి ఉండగా ఇంచుమించు 200 మి.మీ మేర పడింది. ఈనెల 14నుంచి 17 వరకూ వాయుగుండం ప్రభావం జిల్లాపై ఉండగా ఆ సమయంలోనే కాక అంతకు ముందు రెండు మూడు రోజులు, తర్వాత మరో రెండు రోజులు కూడా వర్షాలు కురిశాయి. శుక్ర, శనివారాల్లో సుమారు 27.0 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. ఆదివారం ఉదయానికి 24 గంటల వ్యవధిలో దాదాపు 17.9 మి.మీ కురిసింది. అప్పటికే జిల్లా అంతటా సాధారణం కన్నా ఎక్కువగా, కొన్ని మండలాల్లో రెండు, మూడు రెట్లు అధికంగా కురిసిన వర్షాలు పంటలను నష్టపర్చాయి. ఆదివారం ఉదయానికి 24 గంటల వ్యవధిలో జిల్లాలోనే అత్యధికంగా సింగరాయకొండ మండలంలో 65.20 మి.మీ వర్షపాతం నమోదైంది. చీమకుర్తిలో 59.0, ఒంగోలు 50.40, కొకనమిట్లలో 48.0, కొత్తపట్నంలో 44.0, పొదిలిలో 42.4 మి.మీ కురిసింది. మరో పది మండలాల్లో 15నుంచి 30 మి.మీ నమోదైంది. ఇతర ప్రాంతాల్లోనూ జల్లులు పడ్డాయి.

రోడ్లు, పారిశుధ్యం అధ్వానం

అసలే అంతంతమాత్రంగా ఉన్న రోడ్లు వర్షాలతో మరింత దారుణంగా మారాయి. గ్రామాలు, పట్టణాల్లోని అంతర్గత రోడ్లు చాలాచోట్ల జలమయమై కనిపిస్తున్నాయి. పలు ప్రాంతాల్లోని ప్రధాన రోడ్లపై సైతం ఇప్పటికే పెద్దఎత్తున గుంతలు పడి వాటిలో వర్షపు నీరు చేరడంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల అర్ధగంట ప్రయాణానికి గంటన్నర పడుతోంది. అదేసమయంలో పట్టణం పల్లె అన్న తేడా లేకుండా పారిశుధ్యం పరిస్థితి దారుణంగా మారింది. పట్టణాలలో ఆక్రమణలు అధికమై మురుగు అంతా రోడ్లపైకి చేరింది. పల్లెల్లో రోడ్లు, కాలువలు ఏకమై నీరుపారి దుర్గంధం వెదజల్లుతోంది. తక్షణం అధికార యంత్రాంగం పారిశుధ్యం, వ్యాధుల నియంత్రణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

వాగులు, వంకల్లో జలకళ

జిల్లాలో చాలాకాలం తర్వాత వాగులు, వంకలు చిన్న, పెద్ద చెరువులు, కాలువలు ఇతరత్రా అన్ని నీటి వనరులు జలకళను సంతరించుకున్నాయి. ఈ సీజన్ అవసరాలకు నీటి ఇక్కట్లు ఉండవని ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా పది రోజులపాటు ముసురు వర్షంతో అవస్థలు పడిన రోజువారీ కూలీ పనులు, చిరు వ్యాపారులు చేసుకొనే వారు ప్రస్తుతం వర్షం తెరపి ఇవ్వడంతో ఆ పరిస్థితి నుంచి తేరుకుంటున్నారు. రోజువారీ పనుల్లో నిమగ్నమయ్యారు.



క్రీడా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఏసీఏ బృందం

క్రీడా రంగంలో రాజకీయ జోక్యం తగదు

- వైసీపీ హయాంలో నిర్వీర్యం
- కూటమి ప్రభుత్వం రాకతో క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్
- ఆంధ్రా క్రికెట్ గ్రౌండ్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్‌చార్జి విజయ్‌కుమార్

పర్చూరు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : క్రీడా రంగంలో రాజకీయ జోక్యం తగదని, గత వైసీపీ హయాంలో ఆ రంగం నిర్వీర్యమైందని ఆంధ్రా క్రికెట్ గ్రౌండ్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్‌చార్జి అధ్యక్షుడు (ఏసీఏ) టీ విజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం పర్చూరులోని వైజంక్షన్ సమీపంలో ఏర్పాటు చేయనున్న రుగ్వేద్ క్రికెట్ ఏరీనా క్రీడా ప్రాంగణాన్ని ఏసీఏ బృందం పరిశీలించింది. తొలుత ప్రాంగణంలోని వసతులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విజయ్‌కుమార్ మాట్లాడారు.

క్రీడారంగం అభివృద్ధి, క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్‌ను ఉండేలా కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. గ్రామీణ క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించి జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేసిన ప్రతిపాదన మేరకు పర్చూరులోని క్రికెట్ క్రీడా ప్రాంగణం కోసం పరిశీలించామన్నారు. లక్షల వ్యయంతో ప్రాంగణం ఏర్పాటు చేస్తున్న ఇంటూరి వంశీని ఆయన అభినందించారు. దీనిని మరింత అభివృద్ధి చేసి జిల్లా, రాష్ట్ర, రంజీ స్థాయి పోటీలు నిర్వహించే విధంగా తమవంతు సహకారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఉమ్మడి ప్రకాశం జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగిశెట్టి మోహన్‌దాస్ మాట్లాడుతూ పర్చూరు అంటే క్రికెట్ అన్న నానుడిని గుర్తించి వారికి మరింత ప్రోత్సాహం అందించాలన్న ఆశయంతో ఎమ్మెల్యే ఏలూరి చూపుతున్న చొరవ ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ కొల్లా మధు, ప్రతినిధులు సాయి కృష్ణ, సతీష్, టీడీపీ నాయకులు మక్కెన శేఖర్‌బాబు, షేక్ షంషుద్దీన్, మామిడిపాక హరిప్రసాద్, అగ్నిగుండాల వెంకట కృష్ణ, చెరుకూరి చింపయ్య (శ్రీధర్), జనసేన నాయకులు కారంపూడి సందీప్ తేజ, దీర్ఘాల రమేష్, తోట మణి, పర్చూరు క్రికెట్ క్లబ్ ప్రతినిధులు తులసి శ్రీనివాసరావు, రంగిశెట్టి రవికుమార్, ముత్యాల రాజేష్, కొసనా రమేష్, శివాలశెట్టి రవి, ఆకుల సురేష్, జవహర్ పాల్గొన్నారు.

డబ్బు కొట్టు... లైసెన్స్ పట్టు!

- దీపావళికి బాణ సంచా విక్రయ దుకాణాలకు అనుమతుల్లో చేతివాటం
- దరఖాస్తుదారులతో రెవెన్యూ సిబ్బంది బేరాలు

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : దీపావళి పండుగకు తాత్కాలికంగా బాణసంచా విక్రయించేందుకు ఇచ్చే లైసెన్సుల విషయంలో రెవెన్యూ అధికారులు చేతివాటం చూపుతున్నారు. దరఖాస్తుదారులతో బేరాలు మాట్లాడుకొంటున్నారు. ఒక్కొక్కరి నుంచి రూ.5వేల నుంచి రూ.10వేల వరకూ వసూలు చేస్తున్నారు. ముఖ్యంగా ఆర్డీవో కార్యాలయాల్లో పనిచేసే కొందరు ఉద్యోగులు ఈ వ్యవహారంలో కీలకపాత్ర పోషిస్తున్నారు.

జిల్లాలో పెద్దఎత్తున బాణసంచా విక్రయాలు

దీపావళి పండుగకు జిల్లాలో పెద్దఎత్తున బాణసంచా విక్రయాలు జరుగుతాయి. మూడురోజులపాటు లక్షల రూపాయల వ్యాపారం జరుగుతుంది. బాణ సంచా విక్రయాల ద్వారా మంచి లాభాలు కూడా ఉండటంతో వ్యాపారులు లైసెన్స్‌ల కోసం పోటీపడతారు. అయితే వారంతా ముందుగా దుకాణాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అందుకోసం మీసేవ, సచివాలయాల నుంచి పలు రకాల ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తులు చేసుకుంటారు. వీటిని పరిశీలించిన అనంతరం రెవెన్యూ అధికారులు లైసెన్సులు మంజూరు చేస్తారు. ఇప్పటికే దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. ఈనెల 22వతేదీతో గడువు ముగుస్తుంది.

మొదలైన వసూళ్లు

రెవెన్యూ అధికారుల నుంచి లైసెన్స్ పొందిన వారు ఈనెల 29నుంచి 31వతేదీ వరకు మూడురోజులపాటు ప్రభుత్వ యంత్రాంగం గుర్తించిన ప్రదేశాల్లో బాణసంచా విక్రయించాల్సి ఉంటుంది. ఈ వ్యవహారంలో ఆర్డీవో కార్యాలయాలు కీలకంగా ఉంటాయి. ఈనేపథ్యంలో ఆర్డీవో కార్యాలయాల్లో పనిచేసే కొందరు ఉద్యోగులు ఇప్పటికే దరఖాస్తుదారులతో బేరసారాలు సాగిస్తున్నారు. ఆర్డీవోలు ఇటీవలనే బాధ్యతలు స్వీకరించడంతో ఆ ఉద్యోగులే అన్నీ తామై వసూళ్లను కొనసాగిస్తున్నారు.



శరత్‌బాబుకు పురస్కారం అందజేస్తున్న వెంకయ్య

యువ రైతుకు పురస్కారం

మార్టూరు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : యువ రైతుకు రైతు నేస్తం పురస్కారం లభించింది. ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరిస్తూ వ్యవసాయంలో పలువురు రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న మండలంలోని బొబ్బేపల్లి గ్రామానికి చెందిన యువ రైతు పెంట్యాల శరత్‌బాబు రైతునేస్తం పురస్కారాన్ని అందుకున్నారు. రైతు నేస్తం పత్రిక 20వ వార్షికోత్సవం సందర్భంగా వ్యవసాయ రంగానికి జీవితాంతం సేవలందించిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త పద్మశ్రీ డాక్టరు ఐవీ సుబ్బారావు పేరిట వ్యవసాయ అనుబంధ రంగాలలో సేవలను అందించిన వారికి రైతు నేస్తం పురస్కారాలు-2024 పేరిట అందచేస్తున్నారు. శ్రీముప్పవరపు ఫౌండేషన్, రైతునేస్తం సంయుక్త నిర్వహణలో ఆదివారం కృష్ణా జిల్లా, గన్నవరం సమీపంలో ఆత్కూరు, స్వర్ణభారత్ ట్రస్ట్‌లో పురస్కారాలను ప్రదానం చేశారు. అవార్డులను అందుకున్న 20 మంది రై తుల్లో శరత్‌బాబు ఉన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు శరత్‌బాబుకు పురస్కారాన్ని అందజేశారు. కా ర్యక్రమంలో రైతు నేస్తం పత్రిక ఎడిటర్ పద్మశ్రీ పురస్కారగ్రహీత యడ్లపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

టైలర్స్ సంఘ నూతన కమిటీ ఎన్నిక

చీరాలటౌన్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం వీరరాఘవపేటలోని ఆనందమయ నిలయంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రతినిధులు చీరాల పట్టణ నూతన కమిటీని ఎన్నికున్నారు.అసోసియేషన్ అభివృద్ధికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వేల్పుల వెంకటేశ్వర్లు, భాస్కరరావు, మాధవరావు, బాషా, జాన్, నసీబా, పద్మ, సుబ్రహ్మణ్యం, జిలానీ, ఉమా, హైసర్, సలీమ్ పాల్గొన్నారు.

వాలీబాల్ జిల్లా జట్టుకు పందిళ్లపల్లి విద్యార్థులు ఎంపిక

వేటపాలెం(చీరాల), అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి) : పందిళ్లపల్లి హైస్కూల్ విద్యార్థులు ఇద్దరు వాలీబాల్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. శనివారం త్రోవగుంట జడ్పీ హైస్కూల్‌లో అండర్-17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన బాలబాలికల జిల్లా జట్టుకు వాయిల వెంకయ్య, వాయిల నందూరావు ఎంపికయ్యారు. వారిని స్కూల్ హెచ్ఎంటీ శేఖరరావు, స్కూల్ మేనేజిమెంట్ కమిటీ ఛైర్మన్ సీహెచ్ రాంబాబు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.





పెరిగిన వరి సాగు

» గతంలో 500, ప్రస్తుతం 1,150 ఎకరాల్లో నాట్లు

» సాగర్ నీరు రావడంతో రైతుల మొగ్గు » కలిసొచ్చిన వర్షాలు



నాగరాజుపల్లి పొలాల్లో వరినాట్లు వేస్తున్న రైతు కూలీలు

మార్టూరు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : ఈ ఏడాది మండలంలో వరి సాగు పెరుగుతున్నది. సాగర్ కాలువ రావడంతో రైతులు వరి పంట వైపు మొగ్గు చూపుతున్నారు. ఖరీఫ్‌లో 1150 ఎకరాలలో వరి సాగుచేపట్టారు. గత సీజన్‌లో ఖరీఫ్‌లో కేవలం 400 నుంచి 500 ఎకరాలను మాత్రమే సాగుచేశారు. ఈ ఏడాది వరి సాగు విస్తీర్ణం పెరిగింది. మండలంలో సాగర్ కాలువ సమీపంలో ఉన్న గ్రామాలైన బొల్లాపల్లిలో 150, కోలలపూడిలో 200, ఇసుకదర్శిలో 200, జొన్నతాళిలో 100, ఇంకా వలపర్ల, నాగరాజుపల్లి, తాటివారిపాలెం, చిమ్మిరిబండ, ద్రోణాదుల తదితర గ్రామాలలో వరి పంట సాగు చేపట్టారు. ప్రస్తుతానికి సాగర్ కాలువ రావడంతోపాటు వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఆనందంగా ఉన్నారు. మొక్కజొన్న సాగు విస్తీర్ణం పెరిగింది. గత ఏడాది మండలంలో సుమారు 4500 ఎకరాలలో సాగు చేయగా, ప్రస్తుతం 10వేల ఎకరాలలో సాగుచేసే అవకాశం ఉంటుందని వ్యవసాయ అధికారులు చెప్తున్నారు. ఇసుకదర్శి లాంటి గ్రామాలలో గత ఏడాది మొక్కజొన్న సాగుచేసిన పొలాల్లో ఈ ఏడాది మాగాణి పంటను సాగుచేయడం విశేషం. మరి కొన్ని గ్రామాలలో మొక్కజొన్నకు ప్రత్యామ్నాయంగా మాగాణిని సాగు చేస్తున్నారు. గత ఏడాది మొక్కజొన్న రైతులు నష్టపోలేదు.

ఉద్యాన పంటలకు ఊపిరి

వారం రోజులుగా కురిసిన వానలు మండలంలో ఉద్యాన పంటలకు ఊపిరినిచ్చాయి. మిరప, దోస, మునగ, వంకాయ, కాకర, టమాటా, చిక్కుళ్లు తదితర కూరగాయలుకు నీటి వసతిలేక ఎండిపోయేదశకు చేరాయి. అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలకు కూరగాయల పంటలు బతికాయని రైతులు చెప్తున్నారు. మండలంలో బొబ్బేపల్లి, నాగరాజుపల్లి, వలపర్ల, కోలలపూడి, ఇసుకదర్శి, రాజుగారిపాలెం, ద్రోణాదుల గ్రామాలలో కూరగాయలు సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉంది. మిరప మొక్కలు కూడా కళకళలాడుతున్నాయి.

పర్చూరులో భారీ వర్షం

పర్చూరు, అక్టోబరు 20, (ఆంధ్రజ్యోతి) : పర్చూరులో ఆదివారం కురిసిన భారీ వర్షంతో రహదారులు, పంట పొలాలు జలమయమయ్యాయి. కుండపోతగా కురవడంతో రోడ్లపైకి భారీగా వరద నీరు చేరింది. దీంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

పల్లె రహదారులకు మోక్షం



సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న అధికారులు

పంగులూరు, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : పల్లె పండుగ కార్యక్రమాలతో గ్రామీణ రహదారులకు మోక్షం లభించిందని ఎంపీడీవో కే స్వరూపారాణి అన్నారు. అందులో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పంగులూరులో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సీసీ రోడ్లు, గోకులాల షెడ్లకు అధికారులు, ప్రజాప్రతినిధులు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు బాచిన చెంచుప్రసాద్, టీడీపీ అధ్యక్షుడు రావూరి రమేష్, పీఆర్ ఏఈ హనుమంతరావు, ఏపీవో సంతోషం, సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం, కార్యదర్శి బీ రాంబాబు, ఈసీ మురళి, సుబ్బారావు, బాచిన చౌదరిబాబు, జాగర్లమూడి సుబ్బారావు, రామారావు, సురేష్, నాగేశ్వరరావు, ఉపాధి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధి



కారంచేడులో సీసీ రోడ్డుకు భూమిపూజ చేస్తున్న అధికారులు, నాయకులు

కారంచేడు : పల్లె పండుగతో గ్రామాల్లో అభివృద్ధి వెలుగులు సంతరించుకుంటాయని టీడీపీ నాయకులు అన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా కారంచేడు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆదివారం భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రంలో భాగంగా గ్రామంలోని రెండు ప్రధాన మంచినీటి చెరువుల మధ్య సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో నేతాజీ, ఈవోఆర్డీ రమేష్‌బాబు, టీడీపీ నేతలు పోతిని ఉదయ్, నల్లగొర్ల శ్రీరాములు, జాగర్లమూడి ప్రహ్లాద, హుస్సేన్, చాగంటి లక్ష్మీన్నారాయణ, ప్రజా కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



మౌలానగర్‌లో బురదగా ఉన్న రోడ్డు

అభివృద్ధికి నోచుకోని శివారు కాలనీలు

అవస్థలు పడుతున్న స్థానికులు

అద్దంకి, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : అద్దంకి పట్టణం లోని పలు శివారు కాలనీలలో అభి వృద్ధి పనులు జరగక ప్రజలు అవస్థలు పడుతున్నారు. వైసీపీ పాల నలో అద్దంకి పట్టణంలోని సీసీ రోడ్ల ఏర్పాటుకు ఎలాంటి నిధులు మంజూరు చేయలేదు. మున్సిపాలిటీలోని సాధారణ నిధులతో కొద్దిమేర మాత్రమే పనులు చేపట్టారు. దీంతో అత్యధిక శాతం శివారు ప్రాంతాలలో అభివృద్ధి పనుల ఊసేలేదు. దీంతో ఉన్నపాటి మట్టి రోడ్లు ఛిద్రమయ్యాయి. చిన్నపాటి వర్షం పడ్డా రోడ్లపై నడిచే పరిస్థితి లేకుండా పోయింది. ఇక సైడ్ డ్రైన్‌లు కూడా లేకపోవడంతో మురుగు నీరు రోడ్డు పైనే నిలిచి ఉంటుంది. ప్రధానంగా మౌలానగర్, గరటయ్య కాలనీ, ఎన్టీఆర్ నగర్, నాగులపాడు రోడ్డులోని పలు వీధులు బురదమయంగా మారుతున్నాయి. రాత్రి సమయంలో ప్రజలు మరింత ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అవుతాయన్న ఆశతో ఆయా కాలనీవాసులు ఎదురు చూస్తున్నారు. సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్‌ల నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.





యర్రబాలెం రోడ్డు పక్కన ఉన్న నేలబావి

చెరువు.. నేలబావి.. మధ్యలో రోడ్డు

భయపడుతూనే ప్రయాణం

మేదరమెట్ల, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): చెరువు, నేలబావి మధ్య ఉన్న రోడ్డులో యర్రబాలెం వాసులు నిత్యం భయపడుతూ ప్రయాణం చేయాల్సి వస్తోంది. సుమారు 1700 జనాబా ఉన్న యర్రబాలెం గ్రామస్థులు నిత్యం ఈ రోడ్డు మీదుగానే ప్రయాణిస్తుంటారు. ప్రతి చిన్న పనికీ గ్రామస్థులు నిత్యం మేదరమెట్లకు వస్తుంటారు. పలువురు యువకులు, ఉపాధి కోసం వచ్చేవారు ఎక్కువే. వ్యవసాయానికి సంబంధించిన ఎరువులు, పురుగు మందుల లోడుతో వెళ్లే వాహనాలు కూడా ఆ రోడ్డులోనే వెళ్తాయి. రాత్రి సమయంలో ఈ రోడ్డులో ప్రయాణించే వారు ఒక పక్క చెరువు, మరో పక్క నేల బావి ఉండడంతో నిత్యం ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఈ బావికి కనీసం గోడ కూడా కట్టలేదు. ఇప్పటికైనా ఇబ్బంది పడకుండా ప్రయాణించేలా అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

శ్రీను కుటుంబ సభ్యులకు పరామర్శ

వేటపాలెం(చీరాల), అక్టోబరు 20(ఆంధ్రజ్యోతి) : ఇటీవల మృతి చెందిన పాపాయిపాలెంకు చెందిన పులి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ చిమటా సాంబు ఆదివారం పరామర్శించారు. వారికి అండగా ఉంటామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీను మృతిపై ఉన్న అనుమానాలను పోలీస్‌శాఖ త్వరితగతిన నివృత్తి చేయాలన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.

నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలి

చీరాల, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : రామకృష్ణాపురంలోని వైసీపీ క్యాంప్ కార్యాలయానికి ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ సోమవారం ఉదయం రానున్నారు. ఉదయం 10 గంటల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి బాపట్లలో వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా మేరుగ నాగార్జున ప్రమాణ స్వీకారానికి హాజరవుతారు. నాయకులు, కార్యకర్తలు ఉదయం 10 గంటలకు క్యాంపు కార్యాలయానికి రావాలని కార్యాలయ ప్రతినిధులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

భరద్వాజకు ఘన నివాళి



రావూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

చీరాలటౌన్, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి): జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ 11వ వర్ధంతిని ఆదివారం సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతినిధులు ముందుగా రావూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పదవ తరగతి మాత్రమే చదువుకుని నిత్య సాహిత్య కృషితో అవార్డును అందుకోవడం భరద్వాజ పట్టుదలకు నిదర్శనమని వారు కొనియాడారు. అనంతరం ప్రముఖ కవి, గేయ రచయిత కర్ల సుబ్బారావుకు డా.రావూరి భరద్వాజ సాహితీ పురస్కారంతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రతినిధులు బత్తుల బ్రహ్మారెడ్డి, నాగవీర భద్రాచారి, రాఘవేంద్ర, కట్టా రాజ్ వినయ్‌కుమార్, రాధాకృష్ణ, ఏకాంబరేశ్వరబాబు, హరిహరరావు, రామారావు, లక్ష్మణాచారి, హరిహర ప్రసాద్, శివాంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు.

కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయానికి నేడు శంకుస్థాపన

ఎన్ఆర్ఐల సహకారంతో నిర్మాణం



వేంకటేశ్వరస్వామి కల్యాణానికి ఏర్పాటు చేసిన షెడ్

అద్దంకి, అక్టోబరు 20 (ఆంధ్రజ్యోతి) : చినకొత్తపల్లి వద్ద కల్యాణ వేంకటేశ్వర స్వా మి ఆలయాన్ని నిర్మించనున్నారు. శ్రీయాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐల సహకారంతో మండలంలోని చినకొత్తపల్లి క్రాస్ రోడ్డు వద్ద నామ్ రోడ్డు వెంబడి భారీ వ్యయంతో కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయం నిర్మాణానికి సోమవారం ఉదయం 9-10 గంటలకు శంకుస్థాపన జరుగుతుందని ట్రస్ట్ ఫౌండర్, ఎన్ఆర్ఐ దేవినేని శ్రీకాంత్ తెలిపారు. అనంతరం 9-30 గంటల నుంచి స్వామి వారి కల్యాణం ప్రారంభమవుతుందని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం ఉంటుందన్నారు. స్వామి వారి కల్యాణం జరిగే ప్రాంతంలో వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా రేకులతో తాత్కాలిక షెడ్‌ను ఏర్పాటు చేశారు.

